అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 04 ఏప్రిల్ 2023 పేజీలు : 04

# నేడు అనంతపురంలో నారా లోకేస్ పాదయాత్ర

**- విజయనగర్ కాలనీ వద్ద బహిరంగ సభ - ఏర్పాట్లను పర్యవేక్షించిన మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి**



విజయనగర్ కాలనీ వద్ద బహిరంగ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి తదితరులు



బహిరంగ సభ ఏర్పాట్ల దృశ్యం

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో**

టిడిపి యువనేత నారా లోకేష్ మంగళవారం అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. నగర శివారులోని పంగల్ రోడ్డు నుంచి టివి టవర్, ఆర్డిటి ఆఫీసు మీదుగా విజయనగర్ కాలనీ వద్దకు చేరుకుంటారు. భోజనం విరామం తర్వాత సాయంత్రం 4 గంటలకు విజయనగరం వద్ద ఏర్పాటు చేసే బహిరంగ సభలో యువనేతనారా లోకేష్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. తదనంతరం జ్యోతిరావు పూలే సర్కిల్, అంబేద్కర్ నగర్ సర్కిల్, పవర్ ఆఫీస్ సర్కిల్, బసవన్న గుడి, విజయక్లాక్ సెంటర్, సూర్యనగర్, సప్తగిరి సర్కిల్, సాయినగర్ చర్చి సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ ఆఫీస్, ప్రభుత్వ ఆసుపత్రి, రుద్రం పేట బైపాస్, కళ్యాణదుర్గం సర్కిల్ మీదుగా బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణ మండపానికి చేరుకుని నారా లోకేష్ అక్కడే బస చేస్తారు. దారి మధ్యలో పాదయాత్రలో భాగంగా వివిధ సామాజిక వర్గాల వారితో సమస్యలు తెలుసుకుంటాడు. ఈ నేపథ్యంలో అనంతపురం అర్బన్ నియోజ కవర్గంలో నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేసేందుకు టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. విజయనగర్ కాలనీ వద్ద సభను విజయవంతం చేసేందుకు నగరంలోపాదయాత్రను విజయవంతం చేసి టీడీపీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేదుకు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో మీజీ డిప్యూటీ మేయర్ గంపన్న, టిడిపి నాయకులు సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, దేవళ్ల మురళీ, ఆదినారాయణ, విజయశ్రీరెడ్డి తదితరులు ప్రత్యేక చర్యలు తీసు కుంటున్నారు. యువగళం పాదయాత్రను అనంతపురం అర్బన్‌లో విజయవంతం చేసి, తన పట్టును, తమ బలాన్ని చూపించనున్నారు.

# పరిశ్రమల కోసం బలమైన చట్టాన్ని తీసుకొస్తాం

**- పన్నులను ప్రక్షాళన చేస్తాం**
**- పాత ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొస్తాం**
**- జగన్ పాలన వల్లే ఏపి బ్రాండ్ ఇమేజ్ దెబ్బతినింది**
**- రాప్తాడు ధర్మవరంలో జరిగిన కబ్జాలపై ప్రత్యేక సిట్‌తో దర్యాప్తు చేయిస్తాం**
**- టిడిపి యువనేత నారా లోకేష్**



మహిళల ముఖాముఖి కార్యక్రమంలోపాల్గొన్న నారా లోకేష్, చిత్రంలో మాజీ మంత్రి పరిటాల సునీత, మాజీ ఎమ్మెల్యే బికె.పార్థసారధి

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో**

వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వాలు మారినా, మళ్లీ వచ్చినా పరిశ్రమలకు ఇబ్బంది లేకుండా మద్యం అమ్మకాలను ఆదాయంగా చూపించి 25 వేలకోట్లు అప్పు తెచ్చాడని ఆయన విమర్శించారు. దిశ చట్టం పేరుతో పోలీస్‌స్టేషన్లుప్రారంభించారే కానీ ఒక్క కేసులో కూడా నిందితులకు శిక్ష పడలేదన్నారు. ఆరు వేల మంది మహిళలకు ఉద్యోగాలు ఇచ్చే జాకీ పరిశ్రమ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి 15కోట్లు డిమాండ్ చేయడం వల్ల పక్క రాష్ట్రానికి తరలి పోయింది. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెత్త పరిపాలన కారణంగా ఏపి అండ్ ఇమేజ్ దెబ్బతినింది. రాప్తాడుకు జాకీ లాంటి మరో పెద్ద సంస్థను



మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన మహిళలు



ముష్టూరు వద్ద రైతులు చీనీ పండ్లతో తయారు చేసిన దండను లోకేష్‌కు వేస్తున్న దృశ్యం

బలమైన చట్టాన్ని తీసుకొస్తాం. పన్నులను ప్రక్షాళన చేసి నిత్యావసర సరుకుల ధరలను తగ్గిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకష్ వెల్లడించారు. సోమవారం రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని అనంతపురం రూరల్ మండలం క్రిష్ణంరెడ్డిపల్లిలో మహిళలతో ఏర్పాటు చేసిన ముఖాముఖి సమావేశంలో నారా లోకేష్ పాల్గొన్నారు. మాజీ మంత్రి పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె.పార్థసారధి తదితరులు పాల్గొన్నారు. మొదట మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను నారా లోకేష్ అడిగి తెలుసుకున్నారు. తదనంతరం లోకేష్ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ మద్యం నిషేదాన్ని దశల వారీగా అమలు చేస్తామని చెప్పి విషయం కంటే ప్రమాద కరమైన మందును తయారు చేసి అమ్ముతున్నాడు.



ఎస్కేయూ వద్ద ఏఐఎస్ఎఫ్ విద్యార్థులకు లోకేష్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

తీసుకొచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం. రాప్తాడు, ధర్మవరంలో జరిగిన భూ కబ్జాలపై ప్రత్యేక సిట్ వేసి దర్యాప్తు చేస్తామని ఆయన విమర్శించారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది ఎన్టీఆర్ అని, మహిళల స్వయం ఉపాధికి డ్వాక్రా ఏర్పాటు చేసింది చంద్రబాబునాయుడని ఆయన పేర్కొన్నారు. ఆటో డ్రైవర్ల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి పన్నులు తగ్గిస్తామని, ఫైన్లు, వేదింపులు లేకుండా చేస్తామని ఆయన వెల్లడించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే హిజ్రాలకు మళ్లీ పెన్షన్ వచ్చేటట్లు చూస్తామని ఆయన వెల్లడించారు.

**పోరాడితే.. కేసులు పెట్టి వేదించారు : మాజీ మంత్రి పరిటాల సునీత**

రాప్తాడు నియోజకవర్గంలో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని, జాకీ సంస్థ కోసం పోరాడిన మహిళలపై కేసులు పెట్టి వేదించారని మహిళలని చూడకుండా అర్థరాత్రి పోలీస్‌స్టేషన్‌లో పెట్టారని, ఆమె విమర్శించారు. రాప్తాడులో వైసీపీ ఎమ్మెల్యే కనుసన్నల్లో పోలీసులు ఓవర్ యాక్షన్ చేస్తున్నారన్నారు. కొంత మంది ఎస్సైలు, సీఐలు ఎమ్మెల్యేల తొత్తులుగా వ్యవహరిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత వెల్లడించారు.

**ఓ తల్లిగా బాధపడుతున్నా.. :**

రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలన్న లక్ష్యంతో ఎండను సైతం లెక్క చేయకుండా యువగళం పాదయాత్ర చేస్తున్న మిగతా 4 లో

# అర్జీలను కాలయాపన చేయకుండా పరిష్కరించండి

**- స్పందనలో 121 అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

**పుట్టపర్తిరూరల్, ఏప్రిల్ 03, ప్రభాతవార్త**

నిర్దేశిత గడువులోగా స్పందన అర్జీలను ఎటువంటి కాలయాపన లేకుండా పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అదికారులను ఆదేశించారు. సోమవారం పుట్టపర్తిలోని మినీ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిసిన ప్రజల నుండి 121 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్జీదారుడికి సంతృప్తి కలిగించేలా పరిష్కారం చూపించాలని, ప్రతి అర్జీకి నాణ్యమైన పరిష్కారం చూపించడం కీలకమన్నారు. స్పందన గ్రీవెన్స్ అర్జీల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండరాదన్నారు. స్పందన అర్జీలు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయి? నిత్యం పరిశీలనచేసుకొని వాటిని సకాలంలో పరిష్కరించే విధంగా ఆయా శాఖల అధికారులు పని చేయాలన్నారు. ఏ అర్జీ కూడా రీ ఓపెన్‌క్యాటరిగిలోకి వెళ్ళకుండా నాణ్యతో కలిగిన పరిష్కారంచూపాలన్నారు. అనంతరం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై డివిజన్, మండల, క్షేత్రస్థాయి అధికారులతో మాటాల్డఆరు. ఉపాధి హామీ క్రింద చేపట్టిన గ్రామ సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్స్, భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం ద్వారా 1452 పనులకు గాను 1236 పనలు మంజూరు కాగా, 1113 పనులు గ్రౌండింగ్ చేయడం జరిగిందని, మిగిలిని 123 పనులు త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం పనులు ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చేపట్టాలన్నారు. హౌసింగ్ కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు చేరుకునేందకు కృషి చేయాలని సూచించారు. వివిధ ప్రభుత్వ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయా శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# కలెక్టరేట్ స్పందనకు 283 అర్జీలు



అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో**

సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి నిర్వహించిన స్పందన కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 283 అర్జీలు సమర్పించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎ న్నికల కారణంగా గత వారానికి ముందు దాదాపు నెల రోజుల పాటు స్పందన కార్యక్రమం నిర్వహించకపోయినప్పటికీ అర్జీలు పెండింగ్‌లో ఉండటం ఆందోళనకరమన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నేరుగా పర్యవేక్షించే కార్యక్రమంలో నిర్లక్ష్యానికి తావు లేదన్నారు. అర్జీ దారుడితో ఫోటో తప్పనిసరి అన్నారు. అర్జీ దారుడితో మాట్లాడి సంతృప్తికర పరిష్కారాలు చూపాలన్నారు. ఒకసారి స్పందనలో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందనే నమ్మకం ప్రజలకు కలిగించాలని, సాధ్యమైనంత వరకు ఒకసారి అర్జీ ఇచ్చిన వ్యక్తిని మరోసారి అదే సమస్యపై జిల్లా కలెక్టరేట్‌కు రావాల్సిన అవసరం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ గాయత్రిదేవి, జడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, ఆన్‌సెట్ సీఈఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధుసూధన్‌యాదవ్, ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



సమస్యలను వివరిస్తున్న అర్జీ దారులు

# పదో తరగతి పరీక్షల్లో ఎనిమిది మంది ఇన్విజిలేటర్లు సస్పెన్షన్

**- ఇద్దరు ప్రశ్నపత్రాలు తారుమారు చేసినందుకు - మిగిలిన ఆరు మంది ఓపెన్‌స్కూల్ పరీక్షల్లో విధుల పట్ల నిర్లక్ష్యం చేసినందుకే**

**- పరీక్షల కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, ఎస్పీ,అసిస్టెంట్ కలెక్టర్,అబ్జర్వర్, డీఈవో,ఏసి - మొదటి రోజు 391 మంది విద్యార్థులు గైర్హాజరు**







పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసి డీఈవోతో వివరాలు తెలుసుకుంటున్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్ , పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేయడానికి వెళ్తున్న జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప , పొట్టి శ్రీరాములు స్కూల్లో విద్యార్థులను తనిఖీ చేసి లోపలికి పంపుతున్న సిబ్బంది

**అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

పదో తరగతి పరీక్షలు ప్రారంభం రోజున ఎనిమిది మంది ఇన్విజిలేటర్లను సస్పెన్షన్ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి యం. సాయిరామ్ ఉత్తర్వులు జారీ చేశారు.

అనంతపురం జిల్లా వ్యాప్తంగా 139 పరీక్షల కేంద్రాల్లో ఉదయం 9:30 గంటల నుంచి 12:45 గంటల వరకు జరిగిన పరీక్షకు 30,693 మంది విద్యార్థులు హాజరుకావాల్సి వుంటే అందులో 3న,302 మంది హాజరై మిగిలిన 392 మంది గైర్హాజరయ్యారు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకుని వారికి కేటాయించిన గది, నెంబర్‌ను చూసుకున్నారు. పరీక్ష ప్రారంభానికి 45 నిముషాల ముందు విద్యార్థులను సిబ్బంది క్షుణంగా తనిఖీ చేసి గదుల్లోకి పంపించారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. పరీక్షల కేంద్రాల చుట్టు ప్రక్కల ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించారు. పరీక్షల్లో మాస్ కాఫీయింగ్ జరగకుండా 7 ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేశారు. 2094 మంది ఇన్విజిలేటర్లను ఏర్పాటు చేశారు. అదే విధంగా జిల్లా వ్యాప్తంగా 18 కేంద్రాల్లో ఓపెన్‌స్కూల్ పరీక్షలు మధ్యాహ్నం 2:30 గంటల నుంచి 5 :30 గంటల వరకు జరిగాయి. పదో తరగతి పరీక్షలకు 892 మందికి గాను 738 మంది హాజరై మిగిలిన 154 మంది గైర్హాజరయ్యారు. ఇంటర్ పరీక్షల్లో 2087 మందికి గాను 1873 మంది హాజరయ్యారు, మిగిలిన 214 మంది గైర్హాజరయ్యారు. ఈ పరీక్షల కేంద్రాలను కూడా అధికారులు, స్క్వాడ్స్ తనిఖీ చేయడం జరిగింది.

**ఎనిమిది మంది ఇన్విజిలేటర్లు సస్పెన్షన్ :** అనంతపురం పట్టణంలో పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత పాఠశాలలో ఓపెన్‌స్కూల్ పరీక్షల కేంద్రానికి ఇన్విజిలేటర్‌గా వెళ్ళిన వై.శివమ్మ (కళ్యాణదుర్గం జెడ్పిహెచ్ఎస్ ఎస్ఏ పిఎస్) తన బ్యాగులో సెల్‌ఫోన్‌ను తీసుకెళ్ళడం జరిగింది. అలాగే శింగనమల మండలం జెడ్పిహెచ్ఎస్‌లో ఎస్ఏ తెలుగు టీచర్ ఎస్.రాజన్న పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత పాఠశాలలో ఓపెన్‌స్కూల్ పరీక్ష కేంద్రానికి ఇన్విజిలేటర్‌గా వెళ్ళి మాస్ కాఫీయింగ్‌కి సంబంధించిన మెటీరియల్ బ్యాగ్‌ను పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. అలాగే సి.గంగిరెడ్డి అనే టీచర్ శింగనమల జెడ్పిహెచ్ఎస్‌లో పనిచేస్తూ శారద నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలలో ఓపెన్‌స్కూల్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా వెళ్ళి మాస్‌కాఫీయింగ్‌కి సంబంధించిన మెటీరియల్‌ను అనుమతించారు. అలాగే పి.నాగరాజు అనే టీచర్ పెద్దవడగూరు జెడ్పిహెస్ఎస్‌లో పనిచేస్తూ శారద నగర పాలక బాలికల ఉన్నత పాఠశాలలోని ఓపెన్‌స్కూల్ పరీక్ష కేంద్రానికి ఇన్విజిలేటర్‌గా వెళ్ళి పిల్లలను ఎక్కడపడితే అక్కడ కూర్చొబెట్టారు, పైగా వారితో మెటీరియల్ కూడా ఉన్నట్లు డీఈవో తనిఖీలో భయటపడింది. అలాగే బాబురావు ( బికెఎస్ మండలం వెంకటాపురం జెడ్పిహెచ్ఎస్‌లో ఎస్ఏ తెలుగు) అనే టీచర్ ఇన్విజిలేటర్‌గా నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగరపాలక ఉన్నత పాఠశాలకు వెళ్ళి పిల్లలను మెటీరియల్ (స్లిప్పులు)తో లోపలికి అనుమతించారు. అలాగే చిదంబరరెడ్డి (బికెఎస్ మండలం కోత్తూరు ఎంపియుపిఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఏ ఇంగ్లీష్) అనే టీచర్ ఇన్విజిలేటర్‌గా పొట్టి శ్రీరాములు నగరపాలక ఉన్నత మిగతా 2 లో

## నేడే మారెమ్మ, కొల్హాపురమ్మ కుంభోత్సవం

బొమ్మనహాళ్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని అరె సముద్రం గ్రామంలో మంగళవారం నిర్వహిస్తున్న ఊరుదేవర కార్యక్రమానికి భక్తులు తరలి వచ్చి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారెమ్మ, కొల్హాపురమ్మ దేవి కుంభోత్సవం మంగళవారం ఉదయం వేదావతి నది నుంచి పవిత్ర గంగను భక్తిశ్రద్ధలతో మేళ తాళాలతో గ్రామంలో ఊరేగింపుగా తీసుకుని వచ్చి అమ్మవారికి పన్నీటి స్నానాలు ఆచరించి, పట్టు వస్త్రాలు, పసుపు కుంకుమలు అర్పించి వడి బియ్యం కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించ బడునని తెలిపారు. బుధవారం అమ్మవారికి అర్పణ, ఉచిత అన్నదాన కార్యక్రమం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమానికి పలువురు భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేశారు.

## 10 పరీక్షలకు పోలీస్ పటిష్ట భద్రత


పోలీసు బందోబస్తు నిర్వహిస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పట్టణంలో నేటి నుంచి మొదలవుతున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు పట్టణ పోలీసులు పటిష్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. సెంటర్ల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని పట్టణ ఎస్ఐ నాగమధు ఆధ్వర్యంలో అన్ని సెంటర్ల వద్ద పోలీసులు ఉంచిపరీక్షలు సజావుగా నిర్వహించడానికి పాటు పడ్డారు. అలాగే విద్యార్థులకు ఎవరైనా ఆకతాయిలు ఇబ్బందులు గురి చేస్తే ఫిర్యాదు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం

**బెలుగుప్ప, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతలో, కెజిబివి ఇతర గ్రామాల నుంచి వచ్చిన 10వ తరగతి విద్యార్థులు రెండు సెంటర్లలో 460 మందికిగాను 451 మంది హాజరయ్యారని ఎంఇఓ మల్లారెడ్డి తెలిపారు. ఈ పదో తరగతి విద్యార్థులను తనిఖీ చేయడానికి స్క్వాడ్ పద్మప్రియ రెండు సెంటర్లను తనిఖీ చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలునిర్వహించాలని ఇన్విజిలేటర్లకు, అధికారులకు సూచించారు. అందులో భాగంగా తహశృల్దారు ఈశ్వరయ్య శెట్టి కూడా పరీక్షల పర్యవేక్షణ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఎస్ఐ రామకృష్ణ, ఎఎస్ఐ రామదాసు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మందు స్వాధీనం


నిందితున్ని చూపుతున్న పోలీసులు

**శెట్టూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** శెట్టూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి.యువరాజుకి సోమవారం ఉదయం సుమారు 5 గంటలకు రాబడిన సమాచారం మేరకు కర్ణాటక రాష్ట్రం, బాదపల్లి నుంచి అక్రమంగా కర్ణాటక మద్యంను కల్యాణదుర్గం మండలంలోని పాల్వాయి గ్రామానికి తరలిస్తున్న అదే గ్రామానికి చెందిన హనుమంతు, భూపతిలను సోమవారం గొల్లలదొడ్డి వద్ద అరెస్టు చేసి, వారి వద్ద నుంచి 250 హ్యావర్డ్స్ చీర్స్ విస్కీ (90ఎంఎల్) టెట్రా పాకెట్లను, ఒక బైకును స్వాధీనంచేసుకుని రిమాండ్‌కు తరలించారు.

## ఉచిత మోటార్ల అవినీతిపై తక్షణం విచారణ చేయాలి

**- కమ్యునిస్టు, దళిత, గిరిజన, ప్రజా సంఘాల నాయకులు ఆర్డిఓకి వినతి**


ఆర్డిఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**కళ్యాణదుర్గం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** నియోజకవర్గంలో ఉచిత మోటార్ల గల్లంతు విషయం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అయితే ఈ ఉచిత మోటార్లు గత ప్రభుత్వంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులను ఉద్దేశించి, రైతులు అభివృద్ధి చెందాలనే ఉద్దేశ యతోకళ్యాణదుర్గం నియోజకవర్గానికి దాదాపు 6వేలుచితమోటార్లు విడుదల చేయించింది. అయితే అందులో సుమారు 2వేలమోటార్లను రైతులకు పంపిణీ చేశారు. మిగిలిన మోటార్లు ఎక్కడ ఉన్నది ఇప్పటికీ అంతు చిక్కని రహ్యం. ఈ ఉచిత మోటార్ల అక్రమ రవాణా సమాచారం అందుకున్న ప్రతిపక్ష నాయకులపై, అక్కడ ఉన్న దళితులపై రాజకీయ ప్రేరేపిత కేసులు పెట్టి ఉచిత మోటార్ల అక్రమ రవాణా గుట్టు బయటపడకుండా కప్పి పుచ్చే ప్రయత్నం చేస్తున్నారు. ఇందులో ఒక దళితుడిపై ఎసీసి , ఎస్టీ అట్రాసిటీ యాక్టు కేసు పెట్టడం వింత విషయం. అక్రమంగా కేసులు పెట్టి ప్రజా సంఘాల నాయకులను ప్రతిపక్ష నాయకులను భయభ్రాంతులకు గురి చేస్తూ, మోటార్ల అవినీతిని కప్పి పెడుతున్న విషయం విధితమే. కావున సంబంధిత రెవెన్యూ సబ్ డివిజన్ మెజిస్ట్రేట్ ఈ ఉచిత మోటార్ల గుట్టుపై విచారణ చేసి, ఇందులో ప్రమేయం ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాక్తులపై క్రిమినల్ కేసులు పెట్టే, ఉచిత మోటార్లను కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులకు అందజేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. తక్షణం వీటిపై విచారణ చేసి ఉచిత మోటార్ల గుట్టును నియోజకవర్గ ప్రజలకు బహిరంగపరచవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. ఈ ఉచిత మోటార్ల విషయంపై కళ్యాణదుర్గం నియోజకవర్గ రైతులకు న్యాయం చేయలేని పక్షంలో అతి తొందరలో కళ్యాణదుర్గం సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ ఆఫీసు ముందు పెద్ద ఎత్తున ప్రతిపక్ష ప్రజా సంఘాల కమ్యునిస్టు నాయకులు అందరిని కలుపుకుని ధర్నా కార్యక్రమాలు చేపడుతామని కూడా ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి గోపాల్, ఓం కార్ యాదవ్, గిరిజన సంక్షేమ సంఘం తిప్పేస్వామినాయక్ ధనుంజయ నాయక్ దళిత జన జాగృతి అధ్యక్షులు ఆర్కే రాజు బిజెపి దళిత విభాగం నాయకుడు శాంత్‌కుమార్, రామదాస్, పాలవాయి సుధాకర్, హనుమంతు, రమేష్ తదితరులుపాల్గొన్నారు.

## మాదిగల సమస్యల పరిష్కారం కోసం వినతి


వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

**శెట్టూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు వీరభద్రయ్య మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర ఎమ్మార్పిఎస్ నాయకులు తిరుపాల్ మాదిగ అనంతపురం జిల్లా ఎమ్మార్పిఎస్ నాయకులు గుంతకల్లు భీమలింగ మాదిగ మెచ్చేరి జయప్రకాష్ మాదిగ సాకే గురుమూర్తి మాదిగ వారి సూచనల మేరకు సోమవారం శెట్టూరు మండలంలో పలు సమస్యలపై తహశీల్దారుని, కరెంటు ఏఈని కలిసి శెట్టూరు అనుపల్లి చెర్లోపల్లి గ్రామ సమస్యలను వివరించారు. సమస్యను వెంటనే పరిష్కారం చేయవలసిందిగా అధికారులను కోరారు. ఈ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి నిరుపేద దళితులకు న్యాయం చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ నాయకులు సాకే గురుమూర్తి మ ఆదిగ తాలూకా ఎమ్మార్పిఎస్ నాయకులు అనుపల్లి రామన్న, యాటకల్లు రామ్మూర్తి, చెర్లోపల్లి వెంకటేశ్వర్లు, కనకూరు శివ, బ్రహ్మసముద్రం అనిల్, శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, మండల గౌరవ అధ్యక్షులు అనంపల్లి మారెన్న, చెవుల దివాకర్, బొచ్చుపల్లి హుస్సేన్, కళాకారుల జిల్లా అధ్యక్షులు యరబోరపల్లి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## పది తెలుగు పరీక్ష ప్రశాంతం

**- మొదటి పరీక్ష రోజు ప్రశాతం - 7 మంది విద్యార్థులు గైరహాజరు**

**- పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు - ఊపిరి పీల్చుకున్న అధికారులు**


కెజీబీవీ పరీక్ష కేంద్రం వద్ద పరిశీలిస్తున్న అధికారులు

**డి.హిరేహాళ్ ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మొదటి రోజు పదవ తరగతి తెలుగు పరీక్ష ప్రశాంతగా నిర్వహించామని విద్యాశాఖాధికారి, తహశిల్దారు, ఎంపీడీఓ, ఎస్.ఐ. ఫ్లైంగ్ స్క్వాడ్ పరీక్షల నిర్వహణా ధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం ఉదయం డి.హిరేహాళ్ మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ రెండు పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాల్లో ప్రారంభమైన సందర్భంగా ఆయా శాఖల మండల స్థాయి అధికారులు రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షల నిర్వహణను పరిశీలించారు. ఈ నేపథ్యంలో రెండు కేంద్రాల పరిధిలో 454 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 447 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 7 మంది విద్యార్థులు పరీక్షలకు గైరహాజర య్యారు. రెండు పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ స్థానిక ఎస్.ఐ.రామకృష్ణారెడ్డి తమ సిబ్బందతో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ భాస్కర్‌బాబు, ఈఓఆర్డీ బలరాంరావు పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఫైంగ్‌స్క్వాడ్ తదితర తనిఖీ బృందాలతో మండల విద్యాధికారి తిమ్మప్ప పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎట్టికేలకు మొదటి రోజు తెలుగు పరీక్ష బాగా రాశామని విద్యార్థులు ఆనందం వెలిబుచ్చారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాల ఆరణలోనే తెలుగు పేపర్‌లో తమకు ఎన్ని మార్కులు వస్తాయని ఎవరికివారు లెక్కలు వేసుకుంటూ ఒకరికొకరు సంతోషం వెలిబుచ్చారు. రెండు కేంద్రాలందు ఎలాంటి మాస్ కాపీయింగ్ లాంట వాటికి తావ్విలేదని నిర్వహణ అధికారులు తెలిపారు.


అమ్మయ్య తెలుగు పరీక్ష బాగా రాశాం

## ప్రశాంతంగా 10వ తరగతి తెలుగు పరీక్ష - 18 మంది గైర్హాజరు

**బొమ్మనహాల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల పరిధిలో పదవ తరగతి పరీక్షలు సోమవారం నిర్వహించినట్లు ఎంఈఓ తిమ్మప్ప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి తెలుగు పరీక్ష ప్రశాంతంగా నిర్వహించినట్లు వారు తెలిపారు. జూనియర్ కళాశాలలో 194 మంది. జిల్లా పరిషత్ హైస్కూలులో 300 మంది, ప్రతిభ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఎ సెంటర్‌లో 250 మంది, బి సెంటర్‌లో 250 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు. మొత్తం మండల వ్యాప్తంగా 833 మంది పదవ తరగతి విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 815 మంది హాజరు కాగా 18 మంది గైర్హాజరయ్యారు.

## వాలంటీర్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు


ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న కమిషనర్

**రాయదుర్గం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** పురపాలక సంఘం పరిధిలోని ఖాళీగా ఉన్న 10 వార్డు వాలంటీర్ పోస్టులకు సోమవారం రాయదుర్గం పురపాలక సంఘం కమిషనర్ దివాకరరెడ్డి ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 10 పోస్టులకు గాను 22 మంది దరఖాస్తు చేసుకోగా 16 మంది అభ్యర్థులు ఇంటరూవ్యుకు హాజరైయ్యారు. ఈ సందర్భంగా మున్సిపాల్ కమిషనర్ వాలంటీర్లకు ఇంటర్వ్యూ చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్‌కిశోర్ బాబు పాల్గొన్నారు. మండల పరిధిలోని చదం గొల్లల దొడ్డి 1.74 ఉడేగోళం సచివాలయం -1 లకు సంబంధించి రెండు గ్రామాల వాలంఈరీ ఉద్యోగాలకు ఇద్దరు దరఖాస్తు చేసుకోగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఎంపిడిఓ కొండయ ఎయ, మండల పరిషత్ అభివృద్ధి విస్తరణ అధికారి ఇంటర్వ్యూలు నిర్వహించారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న కొండయ్య

## అనారోగ్యంతో ఉరివేసుకుని మహిళ ఆత్మహత్య

**లేపాక్షి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని కల్లూరు గ్రామానికి చెందిన ప్రతిమ (43) అనే మహిళ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఇంటిలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎఎస్ఐ ధనుంజయ తెలిపారు. మృతురాలి భర్త నరేంద్ర తెలిపిన మేరకు వివరాలు ఇలా వున్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతుండేదని పలు ఆసుపత్రులో చికిత్స చేయించడం జరిగిందన్నారు. ఇంటిలో ఎవరూలేని సమయంలో ఇంటి పైకప్పుకు ఉరి వేసుకుందన్నారు. మృతురాలికి ఇద్దకు కుమారులు వున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## వ్యక్తి అరెస్ట్ - 267 మద్యం ప్యాకెట్లు స్వాధీనం


స్వాధీనం చేసుకున్న మద్యాన్ని చూపుతున్న ఎస్ఐ

**చిలమత్తూరు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండలంలోని మొరంపల్లి క్రాస్ సమీపంలో అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 267 కర్నాటక లిక్కర్ మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ బాగేపల్లికి చెందిన ఇర్ఫాన్ అనే వ్యక్తి అక్రమంగా తరలిస్తున్న మద్యంతో పాటు మోటర్‌సైకిల్ స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఈ దాడుల్లో సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపై ఫిర్యాదు చేసిన చంద్రా చర్ల గ్రామస్తులు

**కనగానపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమంలో చంద్రా చర్లమండల ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం ప్రమీళ 2021-22 సంవత్సరంలో పాఠశాల గ్రౌండ్ క్లీనింగ్ పేరుతో తప్పుడు బిల్లులు సృష్టించి 40,000 రూపాయలు నిధులు డ్రా చేసి దుర్వినియోగం చేశారని హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ లక్ష్మినారాయణకు చంద్రా చర్లగ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో స్కూల్ చైర్మన్ హనుమేశ్వర్‌రెడ్డి, గ్రామస్తులు నరసింహారెడ్డి, రమణ, అక్కులప , సుకన్య, ఆదెమ్మ, ఆదినారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవినీతి ఆర్‌పికి చైర్‌పర్సన్ మద్దతు బాధాకరం

**- విలేకరుల సమావేశంలో మహిళా సమాఖ్య సభ్యుల ఆవేదన**


మాట్లాడుతున్న మహిళా సమాఖ్య సభ్యులు

**హిందూపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

మున్సిపల్ పరిధిలోని 19వవార్డు మెప్మా విభాగంలో పనిచేసే ఓ అవినీతి రీసోర్స్‌పర్సన్ (ఆర్‌పి)కు హిందూపురం మున్సిపల్‌చైర్‌పర్సన్ మద్దతు తెలపడం బాధాకరమని 19వవార్డు ఐశ్వర్యలక్ష్మి మహిళా సమాఖ్య సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెప్మాలో ఆర్‌పిగా పనిచేసే ఆ మహిళ గ్రూపు సభ్యులకు చెందిన లక్షల రూపాయలు సొమ్ము స్వాహా చేసి అవినీతికి పాల్పడిందని ఇదే విషయంపై హిందూపురం ఇన్‌చార్జ్ ఎంఎల్‌సి ఇక్బాల్, రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశామని ఎంఎల్‌సి ఆదేశాలు ఇచ్చినప్పటికి మున్సిపల్‌చైర్‌పర్సన్ ఆ ఆర్‌పిని విధుల నుండి తొలగించకుండా మద్దతు తెలుపుతోందని ఆరోపించారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ ఎంతో కృషి చేస్తోంటే హిందూపురంలో అందుకు విరుద్ధంగా జరుగుతోందని సమాఖ్య సభ్యులు భారతి, రాధ, తదితరులు అన్నారు. ఆర్‌పి స్వాహా చేసిన సొమ్మును సమాఖ్యకు కట్టించి ఆమెపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## సజావుగా 10వ తరగతి పరీక్షలు

**హిందూపురం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త**

10వ తరగతి పరీక్షలో మొదటి రోజు సోమవారం హిందూపురం మండల వ్యాప్తంగా సజావుగా సాగింది. మండల వ్యాప్తంగా 13 కేంద్రాల్లో 3380 మంది విద్యార్థులు హాజరు కావాల్సి వుండగా 3351 మంది హాజరయ్యారు. మొదటి రోజు 29 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. ఇక వివిధ ప్రాంతాల నుండి పరీక్షా కేం ద్రాలకు వచ్చేందుకు ఆర్టీసిలో ఉచిత ప్రయాణంతో పాటు పరీక్షా కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేసినట్లు విద్యాశాఖాధికారులు తెలిపారు.

## సుకో బ్యాంకుకు రూ.7.87 కోట్ల నికరలాభం

**- బ్యాంకు అధ్యక్షులు మోహిత్‌మస్కీ వెల్లడి**


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న సుకో బ్యాంకు అధ్యక్షులు మోహిత్‌మస్కీ

**బళ్లారి, ఏప్రిల్ 03, ప్రభాతవార్త ;**

అతనికాలంలోనే రాష్ట్రంలో వివిధ జిల్లాల్లో బ్రాంచిలతో వ్యాపారలావాదేవీలు జరిపిన బళ్లారి ప్రధాన కార్యాల యం గల సహకార రంగంలోని సుకో బ్యాంకు 2022-23 సంవత్సరంలో రూ.1560 టర్నోవర్‌తో మొత్తం రూ.18.65 కోట్ల నికర లాభం, రూ.7.87 కోట్ల లాభం గడించినట్లు బ్యాంకు అధ్యక్షులు మోహిత్‌మస్కీ తెలిపారు. బ్యాంకు ప్రధాన కార్యాలయంలో ఆదివారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడిన ఆయన వివరాలు వెల్లడించారు. తమ బ్యాంకు ప్రతి సంవత్సరం తన మొత్తం టర్నోవర్‌ను వృద్ధి చేస్తున్నదని, కర్ణాటక రాష్ట్రవ్యాప్తంగా బ్రాంచిలతో తన సేవలను వినియోగదారులకు అందిస్తున్నట్లు, మొత్తం 29 బ్రాంచిల ద్వారా బ్యాంకు ప్రగతిబాటలో పయనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.940 కోట్ల డిపాజిట్లతో రూ.620 కోట్లు రుణాలు వితరణ చేసినట్లు తెలిపారు. మొత్తం రుణాల వితరణలో రూ.25 లక్షలలోపు చిరు రుణాలు రూ.252 కోట్ల వరకు ఉన్నట్లు తెలిపిన ఆయన, సుకో బ్యాంకు ఎంఎస్‌ఎంఈ రంగానికి ఇస్తున్న ప్రాధాన్యతను ఇది సాక్షి అని పేర్కొన్నారు. బ్యాంకు ఎన్‌పీఏ జీరో శాతం కాగా, ఇది సుకో బ్యాంకు ఆర్థిక భద్రతను సూచిస్తున్నట్లు చెప్పారు. సుకో బ్యాంకు కేంద్ర ప్రభుత్వపు యూపీఐ నగదు చెల్లింపుల సాంకేతిక పరిజ్ఞానం వ్యవస్థను కలిగి ఉండి కర్ణాటకలోని ప్రప్రథమ సహకార బ్యాంకుగా అవతరించిందని చెప్పారు. తమ బ్యాంకు వినియోగదారుల పొదుపుకు ఉంచిన డబ్బుకు హెచ్చు వడ్డీ ఇస్తూ సేవింగ్స్‌కు గౌరవం ఇస్తున్న నేపథ్యంలో గత సంవత్సరం ఆర్‌ఆర్‌ఆర్ (రెపోరిలేటెడ్ రేట్) అనే వినూత్న డిపాజిట్ల యోజనను జారీలోకి తీసుకొచ్చామన్నారు. ఆర్‌బీఐ నిర్ణయించిన రెపో రేటు కన్నా 2.20 శాతం హెచ్చు వడ్డీని ఈ యోజన కింద వినియోగదారులకు చెల్లిస్తున్నట్లు చెప్పారు. ఇది మూడు సంవత్సరాల డిపాజిట్ యోజనగా ఉన్నదని, ప్రతి ఆరు నెలలకోసారి రిజర్వ్ బ్యాంకు రెపో రేటు ప్రకారం వడ్డీ ధర మారుతుందని, ఇది బ్యాంకింగ్ రంగంలో ఒక వినూత్న డిపాజిట్ యోజనగా ఉన్నదన్నారు. నవంబర్ నెలలో ఈ యోజనకు 8.10 శాతం ఉండేది. ప్రస్తుతం ఏప్రిల్ 1 అనంతరం 8.70 శాతం వడ్డీ ధర ఇవ్వడం జరుగుతుంది. సేవింగ్స్ నిర్వహించేందుకు ఇది ఉత్తమ డిపాజిట్ యోజనగా ఉన్నదని, వినియోగదారులు ఈ యోజన సదావశాకాన్ని పొందవచ్చన్నారు. గత సంవత్సరం బళ్లారి ప్రాంతంలో గల కోల్డ్ స్టోరేజీ గోదాములతో ఒప్పందం చేసుకుని అక్కడ రైతులు సేకరించిన వ్యవసాయ పంట ఉత్పత్తులపై తక్కువ వడ్డీ ధరతో రూ.36 కోట్ల రుణాలను ఇప్పటివరకు పంపిణీ చేశామని, దీని ద్వారా బళ్లారి చుట్టుపక్కల రైతుల శ్రేయస్సును కాపాడడంలో సఫలీకృతమైనట్లు మోహిత్‌మస్కీ వివరించారు. ఈ సందర్భంలో బ్యాంకు ఎండీ గిరీష్‌ఎంఆర్, బ్యాంకు పాలక మండలి కార్యదర్శి వెంకటేష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో ఎనిమిది మంది ఇన్విజిలేటర్లు సస్పెన్షన్

**మొదటి పేజీ తరువాయి...** పాఠశాలకు వెళ్ళి విద్యార్థులను సెల్‌ఫోన్‌తో లోపలికి అనుమతించారని ఆర్జేడీ-అబ్జర్వర్ బి.ప్రతాప్‌రెడ్డి తన తనిఖీలో గుర్తించారు.ఈ ఆరు మది ఓపెన్‌స్కూల్ పరీక్షలకు సంబంధించిన ఇన్విజిలేటర్లు. అలాగే హెచ్.నాగవేణి (శింగనమల మండలం తరిమెల జెడ్పిహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఏ మ్యాథ్స్) అనే టీచర్ పదో తరగతి రెగ్యులర్ పరీక్షలకు ఇన్విజిలేటర్‌గా భాష్యం స్కూల్‌కి వెళ్ళి తెలుగు వాళ్లకు సంస్కృతం, సంస్కృతం వాళ్లకు తెలుగు పేపర్లను ఇవ్వడం జరిగింది. అలాగే వి.నాగభూషణం (ఆత్మకూరు మండలం తలుపుల జెడ్పిహెచ్‌ఎస్‌లో పనిచేస్తున్న ఎస్ఏ ఇంగ్లీష్) అనే టీచర్ రెగ్యులర్ పరీక్షలకు అనంతపురంలోని సివిఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లోని పరీక్ష కేంద్రానికి ఇన్విజిలేటర్‌గా వెళ్ళి తెలుగు వాళ్లకు సంస్కృతం, సంస్కృతం వాళ్లకు తెలుగు పేపర్లను అందజేసి విద్యార్థులను గందరగోళానికి గురి చేయడంతో అధికారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఈ కారణాల వలన ఈ ఎనిమిది మంది ఇన్వినిలేటర్లు (టీచర్లు) సస్పెన్షన్ చేస్తూ డీఈవో యం.సాయిరామ్ ఉత్తర్వులు జారీ చేశారు. భవిష్యత్‌లో ఇలా జరగకుండా ఓపెన్‌స్కూల్ పరీక్షలకు సంబంధించిన అన్ని కేంద్రాల్లో సిట్టింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేస్తామని డీఈవో తెలిపారు.

**పరీక్షల కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ :** నగరంలోని రాజేంద్ర నగరపాలక ఉన్నత పాఠశాలలోని పదో తరగతి పరీక్షల కేంద్రాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, అసిస్టెంట్ కలెక్టర్, డీఈవో యం.సాయిరామ్ కలిసి తనిఖీ చేశారు. ప్రతి గదిని పరిశీలించి అక్కడ వసతులపై కూడా ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. అదే విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లా అబ్జర్వర్ (ఆర్జేడీ) బి.ప్రతాప్‌రెడ్డి కూడా పలు పరీక్షల కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే డీఈవో కూడా నగరంలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగరపాలక ఉన్నత పాఠశాలను, పాతవూరులో ఉన్న కస్తూరిబా నగరపాలక బాలికల ఉన్నత పాఠశాలను, పాతవూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నెం:2లోని పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. నేతాజీ స్కూల్లో విద్యార్థులను తనిఖీలు చేయకుండా సిబ్బంది లోపలికి అనుమతించారనే విషయాన్ని డీఈవో తెలుసుకుని అక్కడికి చేరుకుని సిబ్బందితో విద్యార్థులను తనిఖీ చేయించారు. సిబ్బందికి పలు సూచనలు కూడా ఇచ్చారు. ఈ పరీక్ష కేంద్రాన్ని ఏసి గోవిందునాయక్ కూడా తనిఖీ చేశారు. అదే విధంగా ఏడు ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలు 51 కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది.

**పరీక్షల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు : ఎస్పీ :** నగరంలో భాష్యం పాఠశాల పదవ తరగతి పరీక్షల కేంద్రాన్ని జిల్లా ఎస్పీ డా.కె.ఫక్కీరప్ప ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పదో తరగతి పరీక్షలకు పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని, జిల్లా వ్యాప్తంగా అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, జిరాక్స్ సెంటర్లు మూసివేయించామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి స్మార్ట్ వాచ్, మొబైల్ ఫోన్స్, ఐపాడ్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా పకడ్బందీగా చర్యలు తీసుకున్నామన్నారు. మాస్ కాపీయింగ్, మాల్ ప్రాక్టిక్, తదితర అక్రమాలకు పాల్పడితే చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జితో నుంచి అహింసకై మారథాన్ పరుగు


నగరంలో జితో సంస్థ ఆధ్వర్యంలో అహింసకై మారథాన్ పరుగు దృశ్యం

**బళ్లారి, ఏప్రిల్03, ప్రభాతవార్త ;**

నగరంలో అహింసా ఆచరణ కోసం జితో సంస్థ ఆధ్వర్యంలో 3, 5, 10 కి.మీ. మారథాన్ జరిగింది. నగరశివారులోని మోకా రోడ్డులో ఈ మారథాన్ ఏర్పరిచారు. తొలుత 10 కి.మీ. పరుగును ప్రారంభించగా, ఎస్.కె.మోదీ ఫౌండేషన్ నాయకుడు మంజుమోదీ ప్రారంభించారు. జితో మహిళా విభాగం అధ్యక్షురాలు శఫాలీజైన్ స్వాగతం పలికారు. జితో బళ్లారి చాప్టర్ అధ్యక్షుడు రాజేష్‌భగ్రేచా మాట్లాడుతూ జితో అహింసా పరుగులో భాగంగా కొత్త గిన్నిస్ రికార్డును దాఖలు చేసినట్లు పేర్కొన్నారు. మారథాన్ పూర్తి చేసిన సభ్యులందరికీ పతకాలను అందజేశారు. అన్ని వివిధ విభాగాల నుంచి 36 మంది విజేతలను ప్రకటించారు. పాల్గొన్న వారందరికీ టీషర్టులు, బీబీ, క్యాప్‌లు పంపిణీ చేసినట్లు తెలిపారు.

## రాష్ట్రంలోని 13 క్షేత్రాల్లో ఎస్‌యూసీఐ పోటీ

**- రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కె.సోమశేఖర్ ప్రకటన**


పత్రికాగోష్టిలో మాట్లాడుతున్న ఎస్‌యూసీఐ పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కె.సోమశేఖర్

**బళ్లారి, ఏప్రిల్03, ప్రభాతవార్త ;** కర్ణాటక విధానసభ ఎన్నికల్లో రాష్ట్రటంలోని 13 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎస్‌యూసీఐ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని పార్టీ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యుడు కె.సోమశేఖర్ ప్రకటించారు. నగరంలో పత్రికాగోష్టిలో మాట్లాడుతూ ఈ విషయం తెలిపిన ఆయన, బళ్లారి సిటీ క్షేత్రం నుంచి ఆర్.సోమశేఖర్‌గౌడ, కంప్లీ నుంచి ఎ.దేవదాసు, బెంగళూరు రాజాజీనగర్ నుంచి సి.సి.రమ, రాజరాజేశ్వరినగర్ నుంచి వేణుగోపాల్‌భట్, దావణగెరె సౌత్ నుంచి భారతి, దార్వాడ గ్రామీణ నుంచి మధులతగౌడర్, కలబుర్గి సౌత్ నుంచి మహేష్‌ఎస్‌బీ, కలబుర్గి గ్రామీణ నుంచి గణపతిరావు, మైసూరు క్రిష్ణరాజ నుంచి పి.ఎస్.సంధ్య, రాయచూరు నుంచి ఎన్.ఎస్.వీరేష్, తుమ్మకూరు నుంచి ఎస్.ఎన్.స్వామి, విజయపుర నుంచి మల్లికార్జునతలవార్, యాదగిరి నుంచి కె.సోమశేఖర్‌లను ఎన్నికల బరిలో ఉంటారని పేర్కొన్నారు. తాము పోటీచేయని చోట కాంగ్రెస్, బీజేపీ, జేడీఎస్ పార్టీలు మినహా జనపర పోరాటాల్లో పాల్గొనే అభ్యర్థులకు ఎస్‌యూసీఐ మద్దతు తెలుపుతుందన్నారు. ఈనెల 13న బళ్లారి నగరక్షేత్రం అభ్యర్థి, 15న కంప్లీ క్షేత్రం అభ్యర్థి నామినేషన్లు దాఖలు చేస్తారని తెలిపారు. డబుల్ ఇంజన్ బీజేపీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక, కార్పొరేట్ సంస్థల యజమానులపరంగా ఉన్న విధానాలకు వ్యతిరేకంగా నిరంతర పోరాటం జరుపుతున్న ఎస్‌యూసీఐ(కమ్యూనిస్టు) పార్టీ ఎన్నికలను ఒక పోరాటంగా పరిగణించి పోటీ చేస్తున్నదన్నారు. మితిమీరిన అవినీతి, ధరల పెంపు, నిరుద్యోగ సమస్య, రైతుల సంకష్టం, కార్మికుల హక్కుల జారీ చేయని మొండి వైఖరి, దుబారా విద్య, ఆరోగ్యం, నగరాల్లో మౌలిక సౌకర్యాల కొరత, తీవ్ర ఆర్థిక అసమానత తదితర తీవ్ర సమస్యలు ఎన్నికల అంశాలుగా చేసి ప్రచారంలో ప్రజల దృష్టికి తీసుకెళ్తామన్నారు. బీజేపీ, కాంగ్రెస్ తదితర పార్టీల మోసపూరిత నిజస్వరూపం ఏమిటో ప్రజల ముందు బట్టబయలు చేస్తామని ఎస్‌యూసీఐకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తామని వివరించారు. ఈ సందర్భంలో నాయకులు రాధాకృష్ణఉపాధ్య, నాగలక్ష్మి, మంజుల, డాక్టర్ ప్రమోద్, గోవిందు, అభ్యర్థులు ఆర్.సోమశేఖర్‌గౌడ, ఎ.దేవదాస్‌లు ఉన్నారు.

## బీజేపీ నుంచే పోటీ చేస్తా.....

**- వదంతులు నమ్మొద్దు ; ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి**


నగరంలోని వార్డుల్లోప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే సోమశేఖర్‌రెడ్డి

**బళ్లారి, ఏప్రిల్03, ప్రభాతవార్త ;** కొన్ని పత్రికలు, సోషల్ మీడియాలో తన పోటీ విషయమై అసత్య ప్రచారం చేశాయని, అటువంటి వదంతులు నమ్మ వద్దని, తాను బళ్లారి సిటీ బీజేపీ అభ్యర్థిగానే పోటీ చేస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. నగరంలోని 22, 23, 24 వార్డుల్లో సోమవారంనాడు ప్రచారం చేపట్టారు. కొందరు తాను కేఆర్‌పీ పార్టీలోకి వెళ్తున్నట్లు, ఎన్నికల్లో పోటీ చేయడంలేదని పత్రికల్లో, సోషల్ మీడియాలో కథనాలు రాశారని, తన మద్దతుదారులు, నగర ఓటర్లు, ప్రజలు దీనిని నమ్మకూడదని, రెండుసార్లు ఎమ్మెల్యేగా, కేఎంఎఫ్ అధ్యక్షుడిగా చేసిన బీజేపీ పార్టీని వదిలి ఎక్కడికి వెళ్లనని, ఈసారి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచేందుకు ఆశీర్వదించాలని వార్డుల్లోని ప్రజలను ఎమ్మెల్యే కోరడం కనిపించింది. ఎటువంటి పరిస్థితిలోనూ తానూ బీజేపీని వదిలిపెట్టేదిలేదని, పార్టీ అభ్యర్థిగా బళ్లారి నుంచే పోటీ చేసి తీరుతానని ప్రజలకు సోమశేఖర్‌రెడ్డి చెప్పారు.

# మద్దతు ధర, రుణమాఫీ చట్టం పార్లమెంట్‌లో చేయాలి

## - అనంతపురం జిల్లాకు ప్రత్యేక ఫ్యాకేజి ప్రకటించాలి - ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే ధర్నాకు తరలి వెళ్లిన అనంతపురం రైతు సంఘం నేతలు

రాప్తాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర, రుణమాఫీ చట్టం పార్లమెంట్‌లో చేయాలని, అనంతపురం జిల్లా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని, ఏప్రిల్ 5న ఢిల్లీలో జరిగే ధర్నాకుఏ అనంతపురం నుంచి పెద్ద ఎత్తున రైతు సంఘం నాయకులు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. తుంగభద్ర ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు ఉన్న సాగునీటి హక్కులను కాపాడి, హంద్రీనీవాను జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించాలని, పిఎం కిసాన్ సమ్మాన్ ద్వారా జిల్లాలో డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు ఉచితంగా ఇవ్వాలని, పండ్ల తోటలకు అనుబంధంగా గ్యాస్ ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని కోరారు. విద్యుత్ సవరణ బిల్లు 2022 ఉపసంహారించుకోవాలని కరువు జిల్లా అనంతపురంలో పేద, మధ్య తరగతి రైతులకు నెలకు 5వేలు పింఛన్ ఇవ్వాలని ఏప్రిల్ 5 ఢిల్లీలో రాంలీలా మైదానం జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొని, ఢిల్లీ రైతాంగ ఉద్యమ ఫలితంగా మద్ద తు ధరలు, గ్యారెంటీ చట్టం తీసు కొస్తామని హామీ ఇచ్చా కేంద్ర మోదీ ప్రభుత్వం రైతాంగాన్ని మోసగిం చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు తరిమె ల నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు మధుసూధన్, రాజారా మిరెడ్డి, విటి రామాంజి నేయులు, రాయుడు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాసులు, చెన్నారెడ్డి, పోతులయ్య, వెంకటకొండ నారాయణరెడ్డి, నాగమ్మ, చిదంబ రమ్మ, రైతులు జయశేఖర్, రమేష్, పార్వతి, సుభద్రమ్మ, రామాంజి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా కార్యక్రమానికి తరలి వెళ్తున్న రైతు సంఘం నేతలు

# దళిత యువతి మిస్సింగ్, హత్యను చేదించడంలో నిర్లక్ష్యం చేసిన సిఐ, ఎస్‌లను సస్పెండ్ చేయాలి - ఆర్డిఓ మధుసూధన్‌కి కెవిపిఎస్ నేతల వినతి

అనంతపురం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త బ్యూరో

దళిత యువతి మిస్సింగ్, హత్యను ఛేదించడంలో నిర్లక్ష్యం చేసిన శింగనమల సిఐ, నార్పల ఎస్సైలను సస్పెండ్ చేయాలని కోరుతూ జిల్లా రెవెన్యూ భవన్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూధన్‌కు కెవిపిఎస్ నేతలు వినతిపత్రం అందజేశారు.

**ఆందోళనలు చేస్తేనే స్పందిస్తారా..?** వాస్తవంగా దళిత యువతి కడపల రమాదేవి 4వ తేది జాఫర్ పెళ్లి చేసుకుంటానని తీసుకుని వెళ్లి అదే రోజు హత్య చేశాడని కనబడుతున్నది. జాఫర్ తనే వాట్సాప్ ద్వారా రమాదేవి ఆత్మహత్య చేసుకున్నట్లు మెసేజ్ చేశారని తెలుస్తోంది. ఆధారాలతో 6వ తేదిన స్తానిక నార్పల పోలీస్‌స్టేషన్‌లో రమాదేవి తండ్రి నారాయణస్వామి ఫిర్యాదు చేశారు. క్రైం నెంబర్ 35/2023 కింద కేవలం మిస్సింగ్ కేసుగా నమోదు చేశారు. అయితే స్టేషన్‌కు జాఫర్‌ను విచారించేందుకు రెండు సార్లు పిలిచినా అరగంట కూడా స్టేషన్‌లో పెట్టలేదన్నారు. రమాదేవి తల్లిదండ్రులు, దళిత సంఘాలు ఆందోళన చేస్తే 24-3-2023న ఎఫ్‌ఎస్ఐఆర్ లో 302 ఐపిసి, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సెక్షన్ 3(2)ను కలిపి మహిళా మిస్సింగ్ సెక్షన్లను పెట్టారన్నారు. విచారణ తూతూ మంత్రంగా చేయడం పట్ల సిఐ నార్పల, ఎస్సై నిర్ల క్ష్యం చేయడం చట్ట ప్రకారం నేరం. కేసును నమోదు చేసిన ఎఎస్సై దాస్‌పై విచారణ చేస్తే నిజాలు బయటికి వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కెవి పిఎస్ జిల్లా అధ్యక్షులు జి. వెంకటేష్, జిల్లా నాయకులు శివ, నాగేంద్ర, షరీఫ్, వలి, మద్దిలేటి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

# జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఒక్కొక్క ఇంటికి 5 లక్షలు ఇవ్వాల్సిందే..

శింగనమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

రాష్ట్రంలో జగనన్న ఇళ్ల పేరుతో మంజూరు చేస్తున్న గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 1.80 లక్షలు మంజూరు చేస్తోందని, నేడు అన్ని ధరలు ఆకాశాన్ని ంటినందున ప్రభుత్వం వెంటనే ఒక్కో ఇంటికి రూ.5లక్షలు మంజూరు చేయాలని, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ డి.పెద్దయ్య, మండల కార్యదర్శి తరిమెల రామాంజినేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో విఆర్‌ఓ తాతయ్యకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం పూర్తి అయిన టిడ్కో ఇళ్లను లబ్దిదారులకు వెంటనే స్వాధీనం చేయాలన్నారు. జగనన్న ఇంటి నిర్మాణాలను వెంటనే మొదలు పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు స్వరనాగప్ప, ఓబిరెడ్డి, రవి శంకర్, లక్ష్మిరంగయ్య, దైవత్వం, ఓబులే సు, నాగరాజు, ముని, ఓబులపతి తదితరులు పాల్గొన్నారు.



విఆర్‌ఓకు వినతిపత్రం అందజేస్తున్న సిపిఐ నేతలు

# జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 97 పిటీషన్లు

## - జిల్లా ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి



సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ డాక్టర్ పక్కీరప్ప కాగినెల్లి సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 97 పిటీషన్లు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన ప్రతి పిటీషనర్‌తో జిల్లా ఎస్పీ ముఖాముఖిగా మాట్లాడారు. భూతగాదాలు, కుటుంబ కలహాలు, అత్తారింటి వేదింపులు, చిన్న చిన్న రస్తా వివాదాలు, తదితర సమస్య లపై స్వేచ్ఛగా విన్నవించారు. చట్టపరిధిలో సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని సంబంధిత పోలీసు అధికారులకు ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# కెఎస్‌ఆర్ హైస్కూల్ హెచ్‌ఎంపై ఆర్జేడీ ఆగ్రహం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఎస్‌సిఈఆర్‌టి డైరెక్టర్, కడప ఆర్జేడీ బి.ప్రతా ప్‌రె డ్డి సోమవారం జిల్లాకు వచ్చారు. మధ్యాహ్నం నగర ంలోని కెఎస్‌ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశా లను తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులతో కాసేపు మాట్లాడారు. ఆ తర్వాత పలు గదులను పరిశీలిం చారు. ఒక గదిలో కుట్టి మిషన్లు వృధాగా ఉండ టాన్ని ఆర్జేడీ గమనించి వీటిని ఎందుకు నిరు పయోగంగా పెట్టారని హెచ్‌ఎం కిరణ్మయి పై ఆగ్రహం వ్య క్తం చేశారు. వీటిని వినియోగంలోకి తీసుకురా వా లని హెచ్‌ఎంని ఆదేశించారు. లేని పక్షంలో చర్య లు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో ఏసి గోవిందునాయక్ తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆర్జేడీ

# 2,156 ఎస్‌పిఓ (స్పెషల్ పోలీస్ ఆఫీసర్) తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలి

అనంతపురం క్రైం, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

2,156 ఎస్‌పిఓ (స్పెషల్ పోలీస్ ఆఫీసర్) తొలగించిన ఉద్యోగులను విధుల్లోకి తీసుకోవాలని ప్రగతిశీల ప్రజాసా మ్య విద్యార్థి సంఘం (పిడిఎస్‌యూ) సోమవారం జిల్లా కలెక్టర్ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్దయర్శి జి.వీరేంద్రప్రసాద్, ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, జిల్లా కోశాధికారి బండారు శంకర్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా 629 చెక్‌పోస్టులలో స్పెషల్ పోలీస్ ఆఫీసర్లుగా 2,156 మందిని ప్రభుత్వం విధుల్లోకి తీసుకోవడం జరిగింది. వారికి ఎటువంటి నోటీసులు జారీ చేయకుండా ప్రభుత్వం విధుల నుంచి తొలగించడం జరిగింది. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా కమిటీ సభ్యులు మహేంద్ర, ఆనంద్, తిప్పేస్వామి, ఇక్బాల్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ప్రతి పేదవాడి ఆకలి బాధలు తెలుసుకుని, వారికి సహాయం చేయ డమే రంజాన్ పండుగ ముఖ్య ఉద్దేశ్యంగా భావించి సోమవారం అనంతపురం హౌసింగ్ బోర్డు వాస్త వ్యులు జనా బ్‌షేక్ ఖలీల్ బాషా, భార్య ముంతాజ్, చిన్న కోడలు సునీరా-వలిబాషా పుట్టిన రోజు శుభ సందర్భంగా ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో నిరుపేదలను గుర్తించి వారికి పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ తోఫాను వృద్దులు, పేద విద్యార్థుల కోసం అజాద్ నగర్‌లో ఆదరణ సేవా సమాజ్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్మిసున్నటువంటి ఆదరణ హోంలో అందించడం జరిగింది. ఈ పవిత్ర సేవా కార్యక్రమంలో దాత వలి బాషా, సునిర, ట్రస్టు వ్యవస్థాపకులు తాడిమర్రి లాల్ బాషా, ఉపాధ్యక్షురాలు ముం తాజ్, అమన్, నీహా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ట్రస్టు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# గొందిరెడ్డిపల్లిలో ఘనంగా వనభోజనాలు

రాప్తాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త





వనభోజనాలకు వెళ్తున్న గ్రామస్తులు

మండల పరిధజలోని గొందిరెడ్డి పల్లి గ్రామంలో సోమవారం వనభోజ నాలు ఘనంగా నిర్వహించారు. శ్రీరామనవమి పండుగ అనంతరం మరుసటి దినం వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అదే విధంగా గొందిరెడ్డిపల్లి గ్రామంలో ప్రతి కుటుంబం చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఇళ్లకు తాళాలు వేసి అందరూ గ్రామ సమీపంలోని పొలాల్లో చెట్ల కిందనే రోజంతా గడిపారు. గ్రామస్తులు అక్కడే వంటలు చేసుకుని విందు ఆరగించారు. అక్కడ బంధువులు స్నేహితులతో కలిసి కాలక్షేపం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు. పూజారి వేణు, పని, ఉదయ్, మూర్తి, నవీన్, మంజునాథ్, ప్రతాప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందచేయాలి



వినతిపత్రం అందచేస్తున్న టిడిపి నాయకులు

నార్పల రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

అకాల వర్షాల వల్ల పంటనష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందచేయాలని టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకటనరసా నాయుడు పేర్కొన్నారు. సోమవా రం స్థానిక తహశీల్దార్ కార్యాల యం ఎదుట టిడిపి నాయ కులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సం దర్భంగా వారు మాట్లాడుతూ గత నెలలో కురిసిన అకాల వర్షాల వల్ల మండలంలోని పలు గ్రామాల రైతులు తీవ్రంగా నష్టపోయా రన్నారు. ముఖ్య ంగా అరటి, బొప్పాయి రైతులు తీవ్రం గా నష్టపోయార న్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందచేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీనర్ ఎర్రి నాగప్ప, పిట్టు రంగారెడ్డి, రాఘవనాయుడు, జాఫర్, చంద్రబాబు, ఆలం వెంకటరమణ, శ్రీరాములు, భక్తవత్సలం, చిన్న నాయు డు, ముత్తినేని సత్య నారాయణ, బొగ్గు నారాయణ స్వామి, బొగ్గు నాగారు జ్జున, చంద్రమోహన్‌రెడ్డి, కరేపాకు నల్లప్ప, పిఎల్ లక్ష్మినారాయణ, రమేష్, ప్రసాద్, నాగరాజు, వెంకటరాముడు, చంద్రమౌళి, నాగేష్, ఆదెప్ప, మురళి, పులుసలనూతల కాటమయ్య, తలారి మహేష్, వెంకట పతి, వంశీ, తలారి హరీష్, వడ్డే మహేష్, గణేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం - సిడిపిఒ



గర్భవతులు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నార్పల రూరల్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పౌష్టికాహారం, చిరుధాన్యాల వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్య ం సాధ్యమని సిడిపిఒ భారతి పేర్కొన్నారు. మండలంలోని బొందలవాడ సెక్టార్ బి.పప్పూరు గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రం లో సోమవారం పౌష్టికాహార వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్య క్ర మానికి సిపిడిఒ భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ బాలింతలు, గర్భవతులు తప్పనిసరిగా చిరుధాన్యాలు, తృణధాన్యాలు తీసుకోవాలన్నారు. వాటితో సంపూర్ణ ఆరోగ్య ం లభిసు ్తందన్నారు. ఈ సందర్భంగా పిల్లలకు అంగన్‌వాడి సెంటర్‌లో హెల్త్ బేబిషో నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కా ర్యక్రమంలో సూపర్‌వైజర్ ఎం.మధు మాళిని, కార్యకర్తలు వెంకట లక్ష్మి, తి రుపాలమ్మ, హెల్పర్లు అశ్వినిదేవి, రామాంజినమ్మ, గర్భవతులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు పరీక్షలు లేని రోజు విధులకు మినహాయింపు ఇవ్వాలి



డిఇఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

ఎస్ఎస్‌సి-2023 పరీక్షలు నిర్వహించుటలో పాల్గొంటున్న సిఎస్ డిపార్ట్‌మెంట్ ఆఫీసర్, ఇన్విజిలేటర్లు పరీక్షలు లేని రోజు పాఠశాలకు హాజరు కావాలని ఇచ్చి న ఉత్తర్వులను ఉపసంహరి ంచి, ఆ రోజులు వీరికి పాఠశాల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ అనంతపునరం జిల్లా శాఖ జిల్లా విద్యాధికారి సాయిరాంకి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.రవీంద్ర ఆర్.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు శ్రీనివాస్‌నాయక్, నాగరాజు, అంకిరెడ్డి, ఫకృద్దీన్, గోవిందరెడ్డి, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్‌ను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి



మండల కన్వీనర్‌ను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ నవీన్‌కుమార్ గుండె పోటుతో చికిత్స చేయి ంచుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి సోమవారం ఆయన ఇంటి వద్దకు వెళ్లి ధైర్యంగా ఉండాలని, భరోసా కల్పించారు. జాగ్రత్తలు తీసుకో వాలని సూచించారు. ఆయన వెంట సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి, మండల కన్వీనర్ పట్నం నగేష్, లక్ష్మినారాయణ, సర్పంచు నాగమునెమ్మ, ఉపసర్పంచు లక్ష్మినారాయణరెడ్డి, నాగవర్దన్‌రెడ్డి, డా.శివశంకర్‌రెడ్డి, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిసి బిల్లుకై పార్లమెంట్ వద్ద భారీ ధర్నా

## - పెద్ద సంఖ్యలో పాల్గొన్న అంత బిసి నాయకులు

అనంతపురం టౌన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టి చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు పెట్టా లని కేంద్రంలో బిసిలకు ప్రత్యేకమంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని జాతీయ బిసి సంక్షేమ అధ్యక్షులు, రాజ్య సభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రాము డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఢిల్లీలో పార్లమెంట్ వద్ద భారీ ధర్నా నిర్వహిం చారు. ఈ ధర్నాకు ఏపి, తెలంగాణ నుంచి వచ్చిన బిసి సంక్షేమ సంఘం కార్యకర్తలు వందలాది మంది మహాధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాకు దక్షిణాదిరాష్ట్రాల బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ జబ్బాల శ్రీనివాస్ నాయ కత్వం వహించారు. ఆర్.కృష్ణయ్య కె.రాము మాట్లాడుతూ.. వచ్చే జులై నెల లో బిసి బిల్లు సాధనకై 4 లక్షల మందితో పార్లమెంట్ ముట్టడి చేస్తా మని హెచ్చరించారు. ఇది ప్రజా స్వా మ్యదేవం అన్ని కులాలకు, సామా జిక వర్గాలకు జ నాభా ప్రకారం వాటా ఇవ్వా లన్నారు. అప్పుడు దేశంలో సమైక్యత, సమగ్ర, శాంతి ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో నీలా వెంకటేష్, భూసేష్ సాగర్, రామ కృష్ణ, వరప్రసాద్, అనంతయ్య, శ్రీనివాస్, జోషి, సూర్య నారాయణ తది తరులు పాల్గొన్నారు.



నిరసనలో పాల్గొన్న అనంత బిసి నేతలు

# జెఎన్‌టియులో పలువురి బదిలీలు

అనంతపురం సిటీ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జెఎన్‌టియులో పని చేస్తున్న పలువురు బోధనేతర సిబ్బందిని బదిలీ చేస్తూ విసి రంగ జనార్ధన్ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ శశిధర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. జెఎన్‌టియుఎ సూపరింటెండెంట్ మహేష్‌ను కలికిగి ఇంజినీరింగ్ కళాశాలకు, అక్కడి నుంచి మురళీ కృష్ణ సూపరిటెండెంట్‌ను పులివెందుల కళాశాలకు బదిలీ చేశారు. అదే విధంగా జెఎన్‌టియుఏలో సూపరిటెండెంట్ జనార్ధన్‌రెడ్డిని జెఎన్‌టియు రీసెర్చ్ డెవలప్‌మెంట్ క ఆర్యాలయానికి బదిలీ చేశారు.

జెఎన్‌టియు పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల సునీల్‌కుమార్‌ను విసి కార్యదర్శిగా బదిలీ చేశారు. అదే విధంగా సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్‌ను జెఎన్‌టియుఏ ఇంజినీరింగ్ కళాశాల నుంచి జెఎన్‌టియుఏ ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ అసిసెంట్ రాజేష్‌ను జెఎన్‌టియుఏ ఎస్టాబ్లిష్ మెంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రను జెఎన్‌టియుఎ అకౌంట్ సెక్షన్‌కు బదిలీ చేశారు. పులివెందుల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ రాఘవరెడ్డిని జెఎన్‌టియుఏ అకాడమిక్ ఆడిట్ కార్యాలయానికి బదిలీ చేశారు. పులివెం దుల ఇంజినీరింగ్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ శశికిరణ్‌ను ఓటిపిఆర్‌ఐ కళాశాలకు బదిలీ చేశారు. జెఎన్‌టియుఎ సీనియర్ అసిస్టెంట్ రవికుమార్‌ను పులివెందుల ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేపట్టారు. జెఎన్‌టియుఎ సీనియర్ అసిస్టెంట్ ఉమాదేవిని పులివెందుల కళాశాలకు, జెఎన్టఇయు సీనియర్ అససిస్టెంట్ ముత్యాలును పులివెందుల ఇంజినీరింగ్ కళ్ళాశాల, జెఎన్టఇయుఎ సీనియర్ అసిస్టెంట్ గౌసియా నస్రీన్‌ను పులివెందుల ఇంజినీరింగ్ కళాశాలకు బదిలీ చేస్తూ రిజిస్ట్రార్ శశిధర్ ఉత్తర్వులు జారీచేశారు.

# ప్రశాంతంగా పదవతరగతి పరీక్షలు

నల్లమాడ ఏప్రిల్ 03 ప్రభాతవార్త,

జిల్లాలోనే సమస్యాత్మక కేంద్రంగా పేరుబడ్డ నల్లమాడలో సోమవారం పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. నల్లమాడలోని ఎ,బి,సీ సెంటర్లలో కలిపి 638 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కావాల్సి వుండగా అందులో 9 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని డిపార్ట్‌మెంట్ అధికారులు రమణ, చెన్నకేశవప్రసాద్, శోభారాణీలు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండ పరీక్షలను నిర్వహిస్తున్నామని నల్లమాడ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు.

# పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన తహశీల్ధార్

నల్లమాడ ఏప్రిల్ 03 ప్రభాతవార్త,

ఉమ్మడి జిల్లాలోనే సమస్యాత్మక కేంద్రంగా పేరుబడ్డ నల్లమాడ పదవతంగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం తహశీల్దార్ దేవేంద్రనాయక్ తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో నల్లమాడ పరీక్షాకేంద్రాలు సమస్యాత్మక కేంద్రంగా గుర్తింపు పొందడంతో ఇక్కడ తనిఖీ చేశామన్నారు. నల్లమాడలో పరీక్షలు సజావుగా సాగుతున్నట్లు ఆయన తెలిపారు.

# మసీద్ నిర్మాణానికి రూ. 5లక్షలు విరాళం



విరాళం అందజేస్తున్న మాజీసర్పంచ్ మస్తాన్‌వలి

తనకల్లు, ఏప్రెల్ 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని కొర్తికోట గ్రామంలోని మసీద్ ప్రహరీగోడ, మసీద్ లోపల నిర్మాణం కొరకు కొర్తికోట గ్రామ తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ ఎస్‌కె మస్తాన్ వలి రూ. 5లక్షల రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామంలో పుట్టిపెరిగాననీ, మా గ్రామంలో మసీద్ సరిగా లేకపోవడంతో నా వంతు రూ. 5లక్షల రూపాయలు విరాళం అందించి మా ముస్లిం సోదరులందరూ కలిసి రంజాన్ పండుగ ఉపవాసం ఉండి మూడు పూటలా దేవుణ్ణి ప్రార్థించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో కొర్తికోట గ్రామ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఎస్పి

గాండ్లపెంట, ఏప్రెల్ 3, ప్రభాతవార్త:

మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌ను సోమవారం జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న వేమన బ్రహ్మోత్సవాల గురించి, పబ్లిక్ పరీక్షల నిర్వహణ పనితీరు గురించి కదిరి రూరల్ సిఐ శంకర్‌నాయక్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే కదిరి ప్రాంతంలో జరుగుతున్న అసాంఘీక కార్యకలాపాలు, ఇతరత్రా కేసుల పూర్వాపరాల గురించి జిల్లా ఎస్పి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కదిరి డిఎస్పి భవ్యకిషోర్,ఎస్సై మల్లికార్జునరెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పోలీసులతో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి

# నారాలోకేష్‌కు మహిళల నీరాజనాలు

## సంజీవపురంలో పూలబాటపై నారాలోకేష్ - మంగళహారతులు సెల్ఫీలతో బిజి,బిజి



నారాలోకేష్‌తో సెల్ఫీలు దిగుతున్న మహిళలు



గజమాలతో స్వాగతం పలుకుతున్న నాయకులు



పసుపు గొడుగులతో డాన్స్ చేస్తున్న మహిళలు



నారా లోకేష్ కోసం ఏర్పాటు చేసిన పూల బాట

బత్తలపల్లి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు మండలంలోని సంజీవపురం గ్రామంలో మహిళలు మంగళహారతులతో నీరాజనాలు పలికారు. గ్రామంలో పూలబాటపై లోకేష్‌ను నడిపించారు. సోమవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర నియోజకవర్గంలో మూడవ రోజు ముష్టూరు విడిది ప్రాంతం నుండి యర్రాయిపల్లి గ్రామసరిహద్దు వరకు సాగింది. అనంతరం రాప్తాడు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. నాయకులు, కార్యకర్తలు వెంటనడవగా ప్రశాంతంగా పాదయాత్ర ముగిసింది. సంజీవ పురం గ్రామంలో రైతులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లతో వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా గ్రామంలో మహిళలు నారాలోకేష్‌కు మంగళహారతులు పట్టి పూలబాటలో నడిపించారు. సెల్ఫీలు తీసుకునేందుకు ఎగపడ్డారు. క్రేన్ సాయంతో గజమాలలు వేశారు. పచ్చటి గొడుగులతో ఈల లు వేస్తూ డాన్సులు చేశారు. యర్రాయిపల్లి గ్రామం వద్ద తెలుగు రైతు అ ధ్యక్షులు చల్లా శ్రీనివాసుల నాయుడు భారీ గజమాలను క్రేన్ సాయంతో వేయించారు. దీంతో నియోజకవర్గంలో నారాలోకేష్ యువగళం పాదయాత్ర ప్రశాంతంగా ముగిసింది పాదయాత్రలో నారాలోకేష్‌తో నడుస్తున్న నాయకులు కార్యకర్తలు ఆనందంలో మునిగిపోయారు. రాబోయేది తెలు గుదేశం ప్రభుత్వమేనంటూ ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. పోలీసులు సైతం యాత్ర ప్రశాంతంగా ముగియడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# గందరగోళంగా యువగళం పాదయాత్ర

## - ఎందుకు చేస్తున్నాడో.. లోకేష్‌కే తెలియని పరిస్థితి - వైసీపీ పాలనలో అన్ని వర్గాల సంక్షేమం - డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి



సమావేశంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి

అనంతపురం సిటీ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

నారా లోకేస్ చేస్తున్న యువగళం పాదయాత్ర గందరగోళంగా నడుస్తోందని ఒక సారి ప్రస్తుత సంక్షేమ పథలను రద్దు చేస్తున్నామంటున్నారని, మరోసారి వాటిని కొనసాగిస్తామని చెబుతుండటం గందరగోళానికి నిదర్శనమని అనంతపురం నగర డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి విమర్శించారు. నగరంలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నారా లోకేష్ చేస్తున్న పాదయాత్ర ఎందుకు చేస్తున్నాడో ఆయనకే తెలియని విధంగా కొనసాగుతోందన్నారు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో.. అధికారంలోకి వస్తే ఏం చేస్తామో.. కూడా చెప్పకుండా కేవలం రెచ్చగొట్టడం, ప్రశాంతతకు భంగం కలిగించేలా పాదయాత్ర కొనసాగిస్తున్నారని విమర్శించారు. సామాజిక స్పృహ లేని వ్యక్తి నారా లోకేష్ అని సమస్యల ప్రస్తావన లేకుండా కేవలం ఎమ్మెల్యేలను దూషించడానికే పాదయాత్ర పరిమితం అవుతోందని ఆరోపించారు. అంతేకాకుండా లోకేస్ పాదయాత్రలో తాను మూర్ఖుడినని స్వయంగా చెప్పుకుంటున్నానని, మూర్ఖుడుకి ఎవరైనా పరిపాలన అందిస్తారా అని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మో హన్‌రెడ్డి పాలన సంక్షేమ పాలన విప్లవం కొనసాగుతోందన్నారు. అన్ని వర్గాలకు అవినీతి రహితంగా అర్హత ప్రామాణికంగా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. అంతేకాకుండా గ్రామ స్వరాజ్య, గ్రామ ప్రగతి వైసీపీ పాలనలో జరుగుతోందన్నారు. నారా లోకేష్ పాదయాత్రలో ఏ ఒక్కరూ తమకు సంక్షేమ పథకాలు అందడం లేదనిచెప్పక పోవడమే రాష్ట్రంలో సంక్షేమ పాలనకు నిదర్శనమన్నారు. అనంతపురం నగరంలో అభివృద్ధి సంతకం నేడు చూస్తున్నామని, నారా లోకేష్ పాదయాత్ర అనంతపురంనగరంలో వేసే ప్రతి అడుగులోనూ నగరంలో అభివృద్ధి కనిపిస్తుందని స్పష్టం చేశారు. ప్రశాంతతకు భగంగం కలిగించేలా రెచ్చగొడితే ఉపేక్షించ బోమని ఆయన హెచ్చరించారు. సమావేశంలో కార్పోరేటర్లు అబుసాలెహా, లాలూ, బాబాఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నే మన భవిష్యత్తు

## - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి



మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి



హాజరైన వాలెంటీర్లు, వైసీపీ కన్వీనర్లు, గృహ సారధులు

శింగనమల, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జగనన్నే మన భవిష్యత్తు అనే కార్యక్రమాన్ని ఈ నెల 7 నుంచి 14వ తేది వరకు అన్ని గ్రామాల్లో ప్రతిష్టాత్మకంగా మొదలు పెటాలని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబ శివారెడ్డి పేర్కొన్నారు. ఆయన సోమవారం లోలూరు, ఆకులేడు, వెస్ట్ నర్సాపురం, శింగనమల, సోదనపల్లి సచివాలయాల్లో వాలెంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, వైసీపీ నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 8 రోజులపాటు జరిగే జగనన్నే మన భవిష్యత్తు కార్యక్రమం లో భాగంగా ప్రతి వాలెంటీర్, పార్టీ నేతలు, ప్రజా ప్రతినిధులు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు తమ పరిధిలోని రోజు కు 8 లేక 10 ఇళ్ల వద్దకు వెళ్లి గత ప్రభుత్వ వైఫల్యాలను, ప్రస్తుత వైఎస్ఆర్ సిపి చేసిన అభి వృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలన్నారు. మద్దతు ఇచ్చే వారి కోసం 8296082960 అనే ఫోన్ నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలన్నారు. అంగీక రిస్తే సందర్శించిన ఇంటికి మొబైల్‌ఫోన్‌కు స్టిక్కర్ అతికించాలన్నారు. ప్రతి ఒక్కరూ ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కూలంకుషంగా వారికి వివరించాలని వివరించి ఈ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరా మిరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, శింగనమల గ్రామ సర్పంచు నాగమునెమ్మ, ఉప సర్పంచు లక్ష్మినారా యణరెడ్డి, డాక్టర్ శివశంకర్‌రెడ్డి, నాగవర్ధన్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ అలీబాషా, నూర్‌మహ్మద్, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ఉద్యోగాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నాం - జడ్పి చైర్మన్ బోయ గరిజమ్మ



కారుణ్య నియామక పత్రాలు అందిస్తున్న జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

జిల్లా పరిషత్‌లో ఉద్యోగుల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని జడ్పి చైర్మన్ బోయ గిరిజ మ్మ పేర్కొన్నారు. జడ్పి క్యాంపు కార్యాలయంలో ఇద్దరికి కారుణ్య నియామకాలను జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ మాట్లాడు తూ.. జిల్లా పరిషత్ పరిధిలో పని చేస్తూ మృతి చెందిన ఉద్యోగస్తుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నా మన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో తమ పదవి కాలంలోనే అత్యధికంగా కారుణ్య నియామకాలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఉద్యోగుల సమ స్యలు పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. అంతకు మునుపు అనారోగ్యంతో మృతి చెందిన పామిడి ఎంపి డిఓ కార్యాలయ ఏఓ శ్రీనివాసరావు మృతదేహానికి వారి నివాసానికి వెళ్లి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. మంచి ఉద్యోగిని కోల్పోయామని ఈ సందర్భంగా విచారం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పి సీఈఓ భాస్క ర్‌రెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాసులు, జిల్లా గణాంక అధికారి అమృ త్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా 10వ తరగతి పరీక్షలు నిర్వహించండి - కలెక్టర్ బసంత్‌కుమార్



పరీక్షల తీరును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా, ఏప్రిల్ 03, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలను ఎటు వంటి మాస్ కాపియింగ్‌కు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమాత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సోమవారం పుట్టపర్తి పట్టణ, పుట్టపర్తి మండల పరిధిలోని పుట్టపర్తి, ఎనుము లపల్లి, జడ్పిపాఠశాలలు, ఎస్ఎస్ఎస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్, బ్రాహ్మణపల్లి వద్ద ఉన్న వారధి స్కూల్ తదితర పరీక్షా కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని, ఏప్రిల్ 03 నుండి 18వ తేది వరకు జరిగే ఈ పరీక్షల్లో జిల్లాలో 125 పరీక్షా కేంద్రాల యందు 25,881 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో అవసరమైన త్రాగునీరు, విద్యుత్ సరఫరా తదితర మౌళిక సదుపాయాలను కల్పించాలని, పరీక్షా హాలులో ఏ విధమైన మొబైల్ ఫోన్‌లు, తీసుకెళ్ళకుండా చూడాలని, పరీక్షలను సులువు గా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశి ంచారు. ఈ కార్యక్రమంలో ఎం ఇఓ వెంకటరమణ నాయక్ తది తరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేద్దాం

## - మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి



పార్టీ నాయ కులతో చర్చిస్తున్న జె.సి ప్రభాకర్ రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర తాడిపత్రి మీదుగా సాగనుండడంతో పాదయాత్రను విజయవంతం చేద్దామని మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. పాదయాత్రకు సంబంధించి రూట్‌మ్యాప్ గురించి జె.సి నివాసంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, బనగానపల్లి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ బిసి జనార్ధన్‌రెడ్డి, డోన్ టిడిపి ఇన్‌చార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డితో జె.సి ప్రభాకర్‌రెడ్డి చర్చించారు.

# పదోతరగతి పరీక్షలు రాసిన ఆరుగురు అంధ విద్యార్థులు



పరీక్షలు రాస్తున్న దృశ్యం

రాప్తాడు, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలో సోమవారం జరిగిన పదో తరగతి పరీక్షల్లో ఇన్నివ్‌జివ్ పాఠశాలలో చదువుతున్న ఆరు మంది అంధ విద్యార్థినులకు రాప్తాడు పరీక్ష కేంద్రంలో నేరుగా ల్యాబ్‌ట్యాప్‌లో పరీక్షలు రాసేలా ప్రభుత్వం అంధ విద్యార్థులకు అనుమతులు ఇచ్చిందని ఎంఈఓ మల్లికార్జున తెలిపారు. అంధ విద్యార్థులకు పరీక్షలు రాయడానికి ప్రత్యేక గది ఏర్పాటు చేశామని ఇలా పరీక్షలు రాయడం రాష్ట్రంలో తొలిసారి కావడం గమనార్హం అని ఎంఈఓ తెలిపారు. విద్యార్థులు సందర్భంగా మాట్లాడతూ.. మాకు ల్యాబ్‌ట్యాబ్ ద్వారా పదో తరగతి పరీక్షలు రాయడానికి అవకాశం కల్పించిన ఆర్డిటి సంస్థకు రుణపడి ఉంటామని తెలిపారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## - ఏపి స్టేట్ ఫుడ్ కమీషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి



విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం



అంగన్‌వాడి కేంద్రంలో రికార్డులను పరిశీలిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమీషన్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి సూచించారు. సోమవారం ఉదయం లేపాక్షిలోని కస్తూరిబా గాంధీ విద్యాలయంతో పాటు ప్రాథమిక పాఠశాల, రేషన్ దుకా ణం, అంగన్‌వాడి కేంద్రాలను జిల్లా అధికారులతో పాటు ఆయన తనిఖీ చేశారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ విద్యాలయంలో కోడిగుడ్డును పిల్లలకు ఇవ్వకుండా పాఠశాల కమిటీ చైర్మన్‌తో పాటు ఏఎన్ఎం విక్రయి స్తున్నారని ఫిర్యాదు రావడంతో తనిఖీ చేశామన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకాదం భోజనాలు అందిస్తున్నారా కోడిగడ్డు, చిక్క, అరటి పండ్లు బాగున్నా యా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా స్టోర్ రూము లోకి వెళ్లి వంట సరుకులు పరిశీలించారు. ఈ పాఠశాలలో అన్ని సక్రమంగా అందుతున్నాయని ఎటువంటి అవకతవకలు జరగడంలేదని గుర్తించారు. అదేవిధంగా నాణ్యమైన భోజనం పిల్లలకు అందిస్తున్నందుకు ప్రిన్సి పాల్ నీలిమాను ఆయన అభినందించారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనంకు సంబంధించి సరుకులు బియ్యం దుకాణం షాపులో సరుకుల నిల్వలు, అంగన్‌వాడి కేంద్రాల్లో రిజిస్టర్ పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ తనిఖీలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ లక్ష్మీకుమారి, సిడిపిఓ రెడ్డిరమణమ్మ, తహశీల్దార్ బాబు, ఎంఇఓ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కోసం బలమైన చట్టాన్ని తీసుకొస్తాం

( మొదటి పేజీ తరువాయి ) లోకేష్‌కు మహిళలందరి తరుపున అభినందనలు తెలియజేస్తున్నానని మాజీ మంత్రి పరిటాల సునీత వెల్లడించారు. కాళ్లకు బొబ్బలు వచ్చినా వాటిని లెక్క చేయకుండా మండు టెండలో ముందుకు కొనసాగుతున్నారని, లోకేష్ ఎండలో నడుస్తుంటే ఓ తల్లిగా నాకు చాలా బాధగా ఉందని ఆమె వెల్లడించారు

**రెండు నియోజకవర్గాల్లో కొనసాగిన యాత్ర :**

యువగళం పేరుతో టిడిపి నేత నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర సోమవారం 59వ రోజు పూర్తి చేసుకుంది. ధర్మవరం, రాప్తాడు నియోజకవర్గాల్లో యాత్ర కొనసాగింది. ఎస్కే యూనివర్సిటీ వద్ద ఏఐఎస్ఎఫ్ నాయకులు లోకేష్ యాత్రలో పాల్గొని సమస్యలపై వినతిపత్రం ఇచ్చారు. ముష్టూరు వద్ద రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్‌కు వివరించారు. సంజీవపురం వద్ద పలువురు సాఫ్ట్‌వేర్‌ఉద్యోగులు లోకేష్‌ను కలుసుకుని యువగళానికి సంఘీభావంతెలిపారు. మధ్యాహ్నం భోజన విరామం సమయంలో మహిళలతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ విధంగా 59వ రోజు రాప్తాడు నియోజకవర్గ పరిధిలోని పంగల్ రోడ్డు వద్ద ఉన్న విడిది కేంద్రానికి నారా లోకేష్ యువగళం పాదయాత్ర చేరుకుంది.

# నిర్లక్ష్యపు నీడలో.. మలయనూరు ఐదు లింగాల ఆలయం

## - అటకెక్కిన ఆలయం అభివృద్ధి - ఘత చరిత్ర ఘనం.. ప్రస్తుత స్తితి దయనీయం..- పంచ పాండవులు నడియాడిన ధరణి.. - వెయ్యి ఏళ్ల క్రితం పంచ పాండవులు.. చోళుల రాజుల బంధ:..- నేడు శిథిలా వస్థ స్తితిలో.. - చోళ రాజుల పాలనలో ఆలయ నిర్మితం..- కళా సంపదకు కాణాచీ ఈ క్షేత్రం - కనుమరుగవుతున్న శిల్ప కళా సంపద..









మలయనూరు ఐదు లింగాల ఆలయం దృశ్యాలు

కుందుర్పి, ఏప్రిల్ 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో నిర్మించిన ఐదు లింగాల ఆలయం గత చరిత్ర అత్యంత ఘనంగా ఉండేది. నేడు ఈ దేవాలయం ఘన చరిత్ర కనుమరుగై ప్రస్తుత స్థితి దయనీయ స్థితిలో నెలకొంది. ఆ ఆలయం అభివృద్ధి అటకెక్కింది అనడంలో సందేహం లేదు. కళా సంపదకు కాణాచిగా నాడు ఓ వెలుగు వెలిగినా.. నేడు కళాహీనంగా కళా సంపద అంతయు కళ్ల ఎదుటనే కనుమరుగవుతుంది. ఈ ఆలయం నిర్లక్ష్యం నీడలో మగ్గుతోంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ నేపథ్యంలో ఐదు లింగాల ఆలయంను పెద్ద పెద్ద రాళ్ల సహాయంతో చూపర్లను విశేషంగా అలరించేలా అతి సుందరంగా నిర్మించారు. తొలి లింగం ఆలయంలో వెలిసిన జ్యోతిర్లింగంలో పానిమట్టంపై ఉన్న లింగాన్ని వేరు చేసేలా, విడదీశారు. గర్భగుడిడలోను, గర్భగుడి ముందు ఉన్న రెండో ప్రాకారంలో పుట్ట వెలిసింది. జ్యోతిర్లింగానికి ఎదురుగా శివుడికి ప్రీతికరమైన నందిని విగ్రహాలు సహజత్వం కళ ఉట్టిపడేలా కళాకారులు నలుపు రాతితో చెక్కడం చూపర్లను విశేషంగా అలరిస్తుంది. రెండు, మూడు, నాలుగు లింగ ఆలయాలు జ్యోతిర్లింగాలు శోభాయ మానంగా వెలిసాయి. తూర్పు దిశగా వెలిసిన ఒకటవ, మూడవ లింగాలు ఆలయంలు అయితే, ఉత్తర, దక్షిణ, దిశగా రెండు, నాలుగవ శివలింగాల ముఖ ద్వారాలతో వెలిశాయి. ఈ ఆలయంలో జ్యోతిర్లింగాలు లేవు, వీటిని అక్కడ నుంచి తొలగించి బయట పడి వేశారు. తూర్పు ముఖ ద్వారంగా లక్ష్మీదేవికి ఇరువైపులా గజా రాజులతో స్వాగతం పలికేలా క్షేత్ర పాలకులు స్వాగతిస్తున్నారు. ఈ ఆలయంపై కప్పుపైన కమల పుష్పాలు సుదరంగంగా చెక్కారు. మూడో లింగం ఎదురుగా నాలుగు స్తంభాలలో కళాఖండాలు ఉట్టిపడేలా చెక్కడం విశేషం. ఈ స్తంభాల మధ్యలో చిన్న కొలనులో వ్యక్తులు నోటితో పీల్చితే నీరు ఆనాడు వచ్చేదని గ్రామస్తులు తెలిపారు. కొంత మంది స్వార్థపరులు ఇక్కడ నిధి నిక్షేపాలు ఉంటాయని భావించి జ్యోతిర్లింగాలను పెకలించడం, సుందరమైన విగ్రహాలను లింగాలను ధ్వంసం చేసినట్లు ఆనవాళ్లు మనకు స్పష్టంగా కనపడుతున్నాయి. స్థల పురాణంలోకి వెళితే.. ఆనాడు ఐదు జ్యోతిర్లింగాలు ఆలయం రాత్రి ఐదు గంటలకు ప్రారంభించి తెల్లవారు జామున కోడి కూత కూసే సమయానికి ఐదు గంటలలోగా ఆలయం నిర్మాణం పూర్తి చేయాలన్నదే వారి నిర్ణీత లక్ష్యం. కానీ పాండవులు శివారాధన తపస్సు చేయాలన్న అయిదు లింగాల ఆలయం నిర్మాణం లక్ష్యం. ఐదవ గుడి నిర్మాణపనులు కార ఇమకుల ప్రారంభించే లోపే అంజన్న ఈ స్వామి ఇక్కడ వెలిస్తే నాకు పూజలు భవిష్యత్‌లో నిలిచేలా కరవుతాయని భావించి సమయం రాత్రి 1 గంటకి కోడి రూపంలో కోడి కూయగా నాల్గవ ఆలయ శిఖరం నిర్మిస్తున్న శిఖరం రాయిని కింద పడేసి వదలారని అనేది ఒక కథనం. కెల్లవారు జామున 5 గంటలకే గడవు లక్ష్యంలో ఐదు గుడులు నిర్మాణం సఫలం కాగా 4 లింగాలకే ఆలయంను కోడి కూతతో ఐదు ఆలయం పనులు విడి ఇక్కడ నుంచి దిలి వెళ్లిపోయారు అనేది మరో కథనం. 5 లింగ దేవాలయం నిర్మాణంకు అమలులో నోచుకోలేక పోయింది. ఈ క్షేత్రంలో అతి పెద్ద దైవ సర్పం నిత్యం సంచరిస్తున్నట్లు గ్రామ పెద్దలు ప్రత్యక్షంగా తిలకించమని, ఆ సర్పం సంచరిస్తున్నట్లు ఆనవాళ్ల జాడను సైతం తిలకించమని తెలిపారు. నేడు ఆలయం అసాంఘీక కార్యకలాపాలకు నిలయంగా మారింది. దీన్ని వినియోగంలోకి తీసుకురావడానికి ఇటు జిల్లా పురావస్తు శాఖ అధికారులు కానీ, అటు ప్రభుత్వం కానీ, స్థానిక అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ పట్టించుకునే వారు కరువయ్యారు. ఈ గ్రామాన్ని మల్లయ్య అనే పాలకుడి పాలించారని, అందుకే మలయ నూరు అని నామకరణం చేశారని ఒక కథ. మరొక కథను ప్రకారం మలయనూరు గ్రామంలో కొండలు, గుట్టలు మధ్యన వెలిసిన గ్రామమే నాడు మల్లూరు నేడు మలయనూరు గ్రామంగా కాల క్రమేణా రూపాంతరం చెందింది. అనంతపురం జిల్లాకు కళ్యాణదుర్గం తాలూకా మీదుగా కుందుర్పి మండలం నుంచి 100 కి.మీల దూరంలో మలయనూరు గ్రామంలోని పంచ లింగాల ఆలయంకు ఒక విశిష్టమైన పౌరాణిక అయిన పరంపర ప్రాధాన్యత సంతరించుకున్న ఘన చరిత్ర కలదు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఈ ఆలయాన్ని ఐదు లింగాల గుడి అని స్థానికులు పిలువబడుతుంది. పురాతన చరిత్ర కారులు ద్వారా ఐదు లింగాల గుడి చరిత్ర సమాచారాన్ని కథలు, కథలుగా చెప్పుకునుచుండగా తెలిసింది. ఈ నేపథ్యంలో తమ చరిత్ర పూర్వీకులు చెప్పిన కథ ఇలా.. అతి ప్రాచీన పురాణ కాలంలో మహాభారతంలోని పంచ పాండవులు వనవాసంలో భాగంగా ఇక్కడ ఉండిన వేళ, మన దక్షిణ భారత దండకారణ్యంలో భాగము అయిన మలయనూరు ప్రాంతంలో పాండవులు నడియాడిన సమయ వేళ. ప్రస్తుతం పిలిచే పెద్ద వంక, రాగి మానవ వంక, ఉద్దంపల్లి వంక, తదతర చిన్న చిన్న తరంగణిలు ఇప్పుడు కార్గి అను పిలువబడే స్థలంలో ఒకే చోట కలిసి త్రివేణి సంగమంగా ఏర్పడిన చోట పవిత్ర స్థలం అని భావించారు. కొంత కాలం ఇక్కడే పాండవులు నివాసం ఏర్పరచుకుని, ఆ ఐదు లింగాల పంచలింగేశ్వరుడి దేవుని శివారాధన జ్యోతిర్లింగాల ఎదుట తపస్సు చేయుటకు పంచ పాండవులు గొప్ప సంకల్పంతో పంచలింగాలను స్థాపించుకుని కొలిచేవారని ఇది స్థలం పురాణ గాధ, నుంచి పాండవులు మలయనూరు గ్రామంలో రోజు ఎవరైనా వ్యక్తి భోజనం లేకుండా ఉపవాసం ఉండేలా శాపించారు. అప్పుడు పూజలు జరిగేవి. అనంతరం గతించిన కాల ఘట్టంలో చరిత్ర మధ్య భారతదేశ చరిత్రలో దక్షిణ భారత సుప్రసిద్దరాజు వంశీయులు అయిన చోళ రాజుల కాలంలో 13వ శతాబ్దంలో అటు పాండవులకు ఇటు చోళులులకు ఏదో ఒక తెలియని బంధం, అనుబంధం, సంబంధం గట్టిగా బలపడి ఉంది. చోళ రాజుల పరిపాలన హయాంలో మలయనూరు ప్రాంతం వారి సామంత రాజుల పరిపాలనలో ఉన్నప్పుడు శివారాధకులైన చోళ రాజులు ఉనికిని కోల్పోయి, ఆలయ శిథిలావస్థ స్థితిలో ఉన్న ఆనాటి పాండవులు పంచలింగాల స్థలంలోని పంచలింగాలు లేక, ఐదు లింగాల ఆలయాన్ని పునరుద్దరించారు. కాగా గొప్ప శిల్ప కళావైభవ నైపుణ్యంతో ఆలయాన్ని అతి సుందరంగా జిల్లాకే తలమాణికంగా నిర్మించారని తెలిసింది.

తద్వారా ఆలయ కట్టడంను రాతితోనే ఒకే రోజులోని ఐదు లింగాల ఆలయంను నిర్మించాలని సంకల్పించడం విశేషం. ఈ క్రమంలోనే కార్మికుల నిర్మాణం చేయుచుండగా అంతకు ముందు నుంచే అక్కడ దగ్గరలో ఉన్న ఆలయంలో ఆంజినేయులు కోడై కూచాడని, జనులు తిలకిస్తారని వారు తలచి అనుకున్న లక్ష్యం విఫలం కాగా ఐదు లింగం ఆలయ నిర్మాణం మరొక చోట నిర్మించాల్సి ఉండగా, అమలుకు నోచుకోక అసంపూర్ణంగా వదిలిపెట్టి వెళ్లారని చెప్పినట్లు సమాచారం తెలిసింది. ఆనాటి నుంచి నేటిదాకా పంచ జ్యోతిర్లింగాలకు ప్రజలు నోచుకోవడం లేదు. అసంపూర్తి నిర్మాణం సుమారు వెయ్యి ఏళ్ల నుంచి ఇప్పటి దాకా అలాగే ఉందని ఆ గ్రామ ప్రజలకు నమ్మకం. సుమారు గత 50-60 ఏళ్ల క్రితం పంచలింగాల గుడి ఉన్న దాంట్లో చక్కగా సుందరంగా ఉండేది. పలువురు స్వార్థపరులు ఈ ఆలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిపారు. ఇక్కడ నిధి, నిక్షేపాలు ఉన్నాయని భావించి అక్రమార్కులు నిధి చోరీదారుల భారినపడి ఆలయాన్ని ధ్వంసం చేసిన స్థితిలో నేడు మగ్గుతుందని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. నంది విగ్రహాలు, ఇతర పలు దేవత మూర్తి వీరు భద్ర విగ్రహాలను కళాఖండాలను వందల సంఖ్యలో మాగానిలో ఎటు చూసినా అక్కడే కనిపించేవి. ఆనాడిక్కడే పాత గ్రామం వెలిసి ఉండేది. ప్రస్తుతం అవన్నీ కాలక్రమేణ మాటా మాయమయ్యాయి. ఆలయంలో శివలింగాలను సూచించే మిళితమైన తెలుగు లిపి భాషలో శిలాశాసనం ఇప్పటికే ఆనవాళ్లు ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. ఈ చోళ రాజుల కాలంలోనే నిర్మించిన ఈ మలయనూరు పంచలింగేశ్వర ఆలయాన్ని చెరువును, 7, 8 శతాబ్దంలో చోళ రాజుల చెరువు అని నామకరణం చేసినట్టు గుర్తించారు. ఇదీ మలయనూరు పంచలింగాల చారిత్రక గాధ, అలనాటి ఆలయం అద్భుత నిర్మాణం కళావైభవాన్ని రేపటి భవిష్యత్తు తరంకు తలిలకించి, తరించడానికి గట్టి ప్రయత్నంతో జీర్ణోదరణ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆ గ్రామస్తులు ఆకాంక్షిస్తున్నారు. మహాభారత పురాణ కాలం నుంచి చారిత్రాత్మక మద్య కాలంలో భారత చోళులు కాలం వరకు కల బంధం మన బంధం, సంబంధం ఎలా బలంగా ఏర్పడి ఉండవచ్చునోనని ఈ చారిత్రక నిరూపణను భావితరాలకు తెలిసేలా సత్తా చాటేలా వివరించాల్సిన బాధ్యత మనందరిపైన అవసరం ఎంతైనా మనపై ఉంది. ఆలయంలో జోతిర్లింగాల ప్రతిష్టించేలా, దేవాలయం అడుగు భాగంలో బండ్ల పరువు మరమత్ చర్యలు చేపట్టాలని ఆ గ్రామస్తులు చరిత్ర కారులు కోరుతున్నారు. ఈ దేవాలయ జీర్ణనోద్ధరణ అభివృద్ధికి పురావస్తు శాఖ అధికారులు ప్రభుత్వం చర్యలు తీసుకుని నిధులు మంజూరు చేయాలని చరిత్రకారులు భక్తాదులు ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పురావస్తు శాఖ అధికారులు వెంటనే సందర్శించి వేయిఏళ్ల ఘన చరిత్ర కలిగిన చోళ రాజులు పాండవులు నడి ఆడిన నేలపై నిర్మించిన పంచలింగాల ఆలయాన్ని పునరుద్దరించేలా, నిత్య పూజలకు ధూప దీప నైవేద్యాలకు నోచుకునేలా చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.